



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
మంగళవారం 11 నవంబర్ 2025 : పేజీలు 8

# పంట కొనుగోలు కేంద్రాలు పకడ్బందీగా నిర్వహించాలి

- కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలి
- ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం సేకరణ చేయాలి
- మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు

2లో




వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు

# షాద్‌నగర్‌కు పొంచి ఉన్న ముప్పు...!



- మరో డేటా సెంటర్ ఏర్పాటుకు రంగం సిద్ధం...?
- నలభై ఎకరాల విస్తీర్ణంలో నిర్వహణకు కసరత్తు
- అనుమతుల కోసం ప్రముఖ సంస్థ దరఖాస్తు
- చాపకింద నీరులా కదులుతున్న ఫైల్

'షాద్‌నగర్‌కు పొంచి ఉన్న ముప్పు' ఇది చదివిన వారు అసలు ఏం జరగబోతుందని ఆలోచించడం సహజమే. అంతలా షాద్‌నగర్ ప్రాంతానికి రానున్న ప్రమాదమేమిటనే విషయం తెలుసుకోవాలన్న ఆతృత కూడా ఉంటుంది. ఎంతో కాలంగా పచ్చని పోలాల మద్య పాడి పంటలతో సంతోషంగా జీవనం సాగిస్తున్న ఈ ప్రాంత ప్రజల నెత్తిన డేటా సెంటర్ రూపాన మరో పిడుగు పడనుంది. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న షాద్‌నగర్ ప్రాంతంలో మరో డేటా సెంటర్ ఏర్పాటుకు రంగం సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇదే జరిగితే ఆ డేటా సెంటర్ మూలంగా ప్రజానీకానికి, పర్యావరణానికి జరిగే నష్టం అంతా ఇంతా కాదు.

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 10):

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజక వర్గంలోని నందిగామ మండలంలో ఓ ప్రముఖ సంస్థ తమకున్న నలభై ఎకరాల వీస్తీర్ణంలో డేటా సెంటర్ ఏర్పాటు చేయాలనుకుంది. ఇందుకు గాను టిఎస్ఐపాస్‌లో ధరఖాస్తు పూర్తి చేసుకున్న వారు సంబందిత శాఖల నో అభ్యక్షన్ సర్టిఫికెట్‌ల సేకరణ పనిలో ఉన్నట్లు సమాచారం. ఇదే జరిగితే రానున్న రోజుల్లో షాద్‌నగర్ ప్రాంతం ఎడారిగా మారే ప్రమాదం ఉంది. నదీ పరివాహక ప్రాతం లేని నందిగామ మండల ంలో డేటా సెంటర్ ఏ ర్పా ట ు ద్వారా భూగర్జ జలాలు పూర్తిగా అడుగంటి పోయి, పచ్చని పంట పోలాలు ప్రశ్నార్ధకంగా మారే అవకాశాలున్నాయని మేధావుల అభిప్రాయం.

## డేటా సెంటర్ అంటే ఏమిటి...?

ఈ కాలంలో అందరూ ఫోన్ వాడటం సహజం. అందులో ఫేస్‌బుక్, య్యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఓటిటిలలో వీడియోలు చూస్తుంటారు. అయితే మనం చూసే వీడియోలు, సినిమాలు అన్నీ ఎక్కడినుండి వస్తాయి.. ఇవ న్నీ ఎక్కడో అక్కడ స్టోర్ అయి ఉంటాయి. మన ఫోన్‌లో మహా అంటే వంద లేదా రెండు వందల జిబీల సామర్ధ్యం ఉంటే అందుకోసం ప్రత్యేకంగా మెమెరీ కార్డు ఉంటుంది. అదేవిదంగా అమెజాన్, నెట్‌ఫ్లిక్స్ వంటి వాటిలో వేలాదిగా ఉండే సినిమాలు, వీడియోలతో పాటుగా నిత్యం మనం ఫోన్‌లో తీసే ఫోటోలు వీడియోలు, కంపనీలకు సంబందించిన డేటా ఇలా అన్నీ కలసి లక్షల కోట్ల జీబిలు ఉంటుంది. అంత డేటాని ఒక ప్లేస్‌లో స్టోర్ చేస్తారు. ఈ సెంటర్‌నే డేటా సెంటర్ అని

మిగతా 2లో

# గజ..గజ...!

- ఉమ్మడి జిల్లాలో పెరిగిన చలి తీవ్రత
- పడిపోతున్న ఉష్ణోగ్రతలు, వణికిపోతున్న జనం
- ఉదయం పది గంటలు దాటినా తగ్గనిప్రభావం
- రెండు రోజులుగా మరింత తీవ్రం
- వికారాబాద్ జిల్లాలో 11.7, మేడ్చల్ జిల్లాలో 12.9చ రంగారెడ్డి జిల్లాలో 14.8 కనిష్ట ఉష్ణోగ్రత నమోదు





ఉదయించే వేళలో కమ్ముకున్న మంచు

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 10) :
చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. తీవ్రచలికి ఉమ్మడి జిల్లా ప్రజలు గజగజ వణుకుతున్నారు. గత రెండు రోజులుగా రాత్రి పూట అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలతో పాటు రాత్రి ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పడిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్టంగా 25.7-30.1 డిగ్రీలు నమోద వుతుండగా రాత్రి ఉష్ణోగ్రత 11 డిగ్రీలు నమోదవుతోంది. సోమవారం వికారాబాద్ జిల్లా మర్పల్లిలో కనిష్టంగా 11.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా మేడ్చల్ జిల్లా ఘటకేసర్

మిగతా 2లో

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో.. డాక్టర్ పోస్టుల భర్తీకి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 10) : నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్‌లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ఎనమిది మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి తెలిపారు. ఎంబీబీఎస్ పూర్తి చేసిన అభ్యర్ధులు ఈనెల 13వ తేదినా స్వయంగా తమ విద్యార్హత సర్టిఫికెట్లు తీసుకుని హాజరు కావాలని తెలిపారు. అర్హతగల అభ్యర్ధులు వారి దరఖాస్తుతో పాటు బయోడేటా, సెల్ఫ్ అటెస్టెడ్ జిరాక్స్ సర్టిఫికెట్లు, ఒకటి నుంచి ఏడో తరగతి వరకు చదివిన బోనపైడ్లు తీసుకుని ఉదయం 10.30 గంటలకు శివరాంపల్లిలోని జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో హాజరు కావాలని ఆమె కోరారు.

## ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 10):** జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గల ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారము సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. రిజిస్టర్ల ను పరిశీలించి సంతకాలు చేశారు.కలెక్టర్ గారితో పాటు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, తహసిల్దార్ లక్ష్మినారాయణ ,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నేమత్ హాలి, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



## షాద్‌నగర్‌కు పొంచి ఉన్న ముప్పు...!

**మొదటిపేజీ తరువాయి...**

అంటారు. ఫోన్‌లో తీసిన ఫోటోలు వీడియోలతో పాటుగా మనం అప్లోడ్ చేసినవి డేటా సెంటర్లలో బద్రంగా ఉంటాయి. పెద్ద పెద్ద కంపనీలు డేటా సెంటర్లను ఏర్పాటు చేసి అక్కడ కంపనీలకు, మానవాళికి సంబందించిన డేటాను స్టోర్ చేస్తారు.

### భూగర్బ జలాలు, పర్యావరణానికి ముప్పు...

డేటా సెంటర్లలో వేల కోట్ల జీబీల డేటా స్టోర్ అయి ఉంటుంది. మరి ఆ డేటాను మేనేజ్ చేయాలంటే దానికి తగ్గట్టుగా నడుచుకోవాలి. మన చేతిలో ఉండే ఫోన్‌నే మనం కంటిన్యూగా గంట వాడితే వేడెక్కి పోతుంది. మరి అలాంటిది ఎంతో మంది యాక్సిస్ చే సే డేటాను పొందుపరిచే డేటా సెంటర్లలో విపరీతమైన వేడి జనరేట్ అవుతుంది. ఈ వేడిని చల్లబరచి సర్వర్లను కూల్ చేయడానికి మంచి నీరు అవసరం ఉంటుంది. ఒక్క మామూలు డేటా సెంటర్‌కు రోజుకు 1కోటి 90 లక్షల లీటర్ల మంచినీరు వినిమయోగిస్తుంది. ఈ నీరుని డేటా సెంటర్ కు అందుబాటులో ఉన్న నది నుండి తీసుకుంటారు. ఒకవేళ నదీ జలాలు లేనట్లయితే బోర్లు మేసి భూగర్బ జలాలను వాడతారు. ఇలా డేటా సెంటర్లలో వాడే నీటిని మనం తిరిగి వాడుకోలేము, అవి వేడికి పూర్తిగా ఆవిరి అయిపోతాయి.ఇంతలా నీరు వినియోగించే డేటా సెంటర్ల ద్వారా భూగర్బ జలాలు పూర్తిగా అడుగంటుపోయే ప్రమాదం ఉంది. అంతేకాదు డేటా సెంటర్ల నిర్వహణకు అధిక విద్యుత్ అవసరం పడుతుంది. దీంతో స్థానిక పవర్ గ్రిడ్‌లపై దాని ప్రభావం చూపుతుంది. దీని మూలంగా నివాసితులకు వ్యాపారులకు అధిక బిల్లులు వచ్చే అవకాశం ఉంది.

షాద్‌నగర్ నియోజకవర్గంలో ఇప్పటికే ఒక డేటా సెంటర్ ఏర్పాటయ్యింది. వ్యాపార ద్యేయంతో మరో ప్రముఖ సంస్థ నందిగామ మండలంలో మరో డేటా సెంటర్ ఏర్పాటుకు రంగం సిద్దం చేయడంపై స్థానికుల్లో ఆందోళన మొదలయ్యింది. గతంలోనే సదరు సంస్థ నలభై ఎకరాలకు పైగా వీస్తీర్ణంలో వ్యవసాయ భూములు కొనుగోలు చేసి దాదాపు ఇరిగేషన్ శాఖ అనుమతులు పొందినట్లు సమాచారం. మిగతా శాఖల అనుమతుల కోసం పెద్ద ఎత్తున పావులు కదుపుతూ సైలెంట్‌గా పనులు చేసుకుంటూ పోతున్నట్లు తెలుస్తుంది. డేటా సెంటర్ అనుమతుల కోసం ప్రముఖ సంస్థ ఎంచుకున్న భూములకు దగ్గరగా చెరువు, చుట్టూ వ్యవసాయ పోలాలు ఉండటంతో పాటుగా పాడి పరిశ్రమపై ఆధార పడి రైతులు ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో అధికారులు సామాన్య రైతులకు, ప్రజలకు, స్థానికులకు ఇబ్బందులు కలగకుండా నూతనంగా ఏర్పాటుచేయాలనుకున్న డేటా సెంటర్‌కు అనుమతులు మంజూరు చేయకూడదని కోరుతున్నారు.

### ఉద్యోగాల కల్పన లేదు.. పాడు లేదు..

ఎన్ని పరిశ్రమలు వచ్చినా స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడంలో మాత్రం పూర్తిగా విఫల మవుతున్నాయి. డేటా సెంటర్ల రాకతో కాస్త ఈ ప్రాంతం అబివృద్దికి అవకాశం ఉన్నా అందుకు తగ్గట్టుగా నష్టాలు ఉన్నాయి. ప్రభత్వం స్థానికులకే 75 శాతం ఉద్యోగాలు ఇచ్చే విదంగా ప్రత్యేక జీవో తేవాలి. అదే సమయంలో వ్యవసాయం, పాడిపరిశ్రమ ద్వారా జీవనం సాగించే రైతులకు అన్యాయం జరగకుండా చూడాలి.



– పినపాక ప్రభాకర్ , కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్

# పంట కొనుగోలు కేంద్రాలు పకడ్బందీగా నిర్వహించాలి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 10) :**

హైద్రాబాద్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల, సహకార, సంబంధిత అధికారులతో ధాన్యం, కాటన్, సోయా, కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యా నాయక్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం, పత్తి, సోయా, తదితర పంటల కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని, వెంటనే కేంద్రాలను ప్రారంభించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, వాతావరణ పరిస్థితులను రైతులకు తెలియజేస్తూ అప్రమత్తంగా ఉంచాలని, కేంద్రాలలో ప్యాడీ క్లీనర్స్, మాచర్ మిషన్, మిషనరీస్, గన్ని సంచులు, తార్పాలిన్లు, లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.వచ్చే మూడు నాలుగు వారాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు, మిల్లర్లు, కాంట్రాక్టర్స్, హమాలీలు, అంశాలపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పూర్తిస్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసే ధాన్యం సేకరణ కొనుగోళ్ల విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో రైతులకు సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్, వ్యవసాయ అధికారి రాజారత్నం, సివిల్ సప్లై డిస్టిక్ మేనేజర్ మోహన్ కృష్ణ, సివిల్ సప్లై అధికారి సుదర్శన్, మార్క్ ఫెడ్‌డియం మీనా, మార్కెట్ అధికారి సారంగా పాణి, రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.









# గజ..గజ...!

**మొదటిపేజీ తరువాయి...**

మండలం ఈఎస్ఎస్ కొండాపూర్‌లో 12.9 డిగ్రీలు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే రంగారెడ్డి జిల్లా కద్దాలలో 14.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఉదయం 10 గంటలు దాటిన చలి తగ్గడం లేదు. సాయంత్రం 4 గంటల నుంచే చలి ప్రారంభమవుతోంది. గత రెండు రోజులుగా చలిగాలుల ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు స్వెట్టర్లు, మాస్కుల దుమ్ము దులుపుతున్నారు. ఇటీవలే తుఫాన్ కారణంగా తలి తీవ్రత పెరిగిందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. చలి తీవ్రత పెరగడంతో ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. ఇళ్లలోనూ చలి ఎక్కుగా ఉండటంతో రగ్గులపై రగ్గులు కప్పుకుని పడుకుంటున్నారు. ఉదయం వేళలో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో.. పాల ప్యాకెట్, పాలు సరపరా చేసే రైతులు, పేపర్ వేసే బాయ్ ఆలస్యంగా పేపర్ వేస్తున్నారు. వేకువజామునే పొలాలకు వెళ్లే రైతులు.. ప్రస్తుతం ఎండ వచ్చాక పొలాలకు వెళుతున్నారు. సాయంత్రం త్వరాగా ఇంటికి తిరిగి వస్తున్నారు.

### ఎక్కువగా వచ్చే వ్యాధిలివే..

శీతాకాలంలో చర్మవ్యాధులు వచ్చే అవకాశం ఉంటంది. దద్దుర్లు, చర్మం పగుళ్లువస్తాయి. ఎక్కువగా నీరు తీసుకోవాలి, గుడ్లు, చేపలు తీసుకోవడం మంచిది. అలాగే అస్తమ రోగులకు చలిగాలులు మరింత చేటు చేస్తాయి. జలుబు, దగ్గ ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. జ్వరం పెరగడం, కోరింత దగ్గ, ముక్కు నుంచి నీరు కారడం వంటి లక్షణాలు తీవ్రమవుతాయి. 40 ఏళ్లపై బడిన వారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది.

ఇదిలా ఉండగా పిల్లలకు చలిగాలి తగిలితే న్యూమోకోకల్ వైరస్ బారిన పడి ఉబ్బసం (న్యూమోనియా) వ్యాధికి గురయ్యే ప్రమాదం ఉంది. 0–5 ఏళ్ల చిన్నారుల్లో ఇది ఎక్కువగా ఉంటుంది. వ్యాధి ప్రభావం వల్ల ఊపిరితిత్తుల్లోని గాలితిత్తులకు ప్రాణవాయువు పంపిణీలో అవాంతరాలు తలెత్తుతాయి. దీని వల్ల తీవ్రమైన దగ్గు, ముక్కుకారడం, అధిక జ్వరం, వంటి వాటితో ఇబ్బంది పడతారు. వెంటనే చికిత్స అందించకపోతే న్యూమోనియాకు దారి తీస్తుంది. చిన్నపిల్లలకు వేడినీటి స్నానం, వేడి ఆహారం, మరిగించిన నీటిని తాగించాలి. వెచ్చని దుస్తులు (ఉన్ని)వేయాలి. ఇంట్లో వాతావరణం వెచ్చగా ఉండేలా చూసుకోవాలి.

### అప్రమత్తత అవసరం

శీతాకాల వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం చల్లగాలిలో తిరగడం సాధ్యమైనంత వరకు మానుకోవాలి. అత్యవసరమనుకుంటే ముఖాన్ని పూర్తిగా కప్పే విధంగా ఉండే టోపీలు, స్వెట్టర్లు వంటి వాటిని ధరించాలి. పిల్లలను బయటకు తీసుకుని వెళ్లినప్పుడు తప్పనిసరిగా ఉన్ని దుస్తులు ధరించాలి. చర్మం పొడిబారకుండా ంాయ్ాలి. పౌష్టికాహారాన్ని తీసుకోవాలి.



డాక్టర్ రాజేంద్రప్రసాద్, చిన్న పిల్లల వైద్యుడు

# ప్రజావాణి ఫిర్యాదులపై వేగవంతమైన చర్యలు తీసుకోవాలి

**● కలెక్టర్ మను చౌదరి ● తక్షణ పరిష్కారానికి అధికారులకు దిశానిర్దేశం**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్, 10):**
జిల్లాలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పౌరుల అర్జీలను కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ లతో కలిసి స్వీకరించారు. మొత్తం 109 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందనే నమ్మకంతో మన వద్దకు వస్తారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకో వడం మనందరి బాధ్యత," అన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిశీలనలో ఏ మాత్రం జాప్యం లేకుండా, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తిరస్కరించాల్సిన దరఖాస్తుల విషయంలో, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా అర్జీదారులకు తెలియజేయాలని సూచించారు. అలాగే స్వీకరించిన ప్రతి దరఖాస్తుపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో వెంటవెంటనే నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మా,, ఇదేందమ్మా,,,!

**● మామ సొమ్ము అల్లుడికి దానం,,,? ● ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపుల్లో గోల్మాల్ ● ఇల్లు కట్టింది అల్లుడు అయితే, మామ ఫోటోతో అప్రూవల్ చేసి కాజేసిన బేస్మెంట్ బిల్లు ● బిల్లుల చెల్లింపుల్లో పంచాయితీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యుల అవినీతి లీలలు ● ఒకరికి బదులు మరొకరి ఖాతా అప్లోడ్ చేసిన పంచాయతీ కార్యదర్శి ● హౌసింగ్ డిపార్ట్మెంట్ చుట్టూ తిరుగుతున్న నిజమైన లబ్ధిదారులు**




హెూబ్య పేరు మీద మంజూరైన బేస్మెంట్ బిల్లు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 10):**
కుల్కచర్ల మండలంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల బిల్లుల చెల్లింపుల్లో చిత్ర విచిత్రాలు చోటుచేసుకుంటున్నాయి. ఇండ్లు కట్టుకున్న వారి పేరున కాకుండా మరొకరి బ్యాంకు ఖాతాలో బిల్లులు జమ కావడంతో లబ్ధిదారులు హౌసింగ్ డిపార్టుమెంటు చుట్టూ తిరుగుతున్నారు. ఇదంతా పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యుల నిర్వాహకం వల్లే అక్రమాలు జరుగుతున్నాయని తెలుస్తోంది.కుల్కచర్ల మండలం పరిధిలోని బిందెమ్ గడ్డ తండా గ్రామ పంచాయతీకి చెందిన నెనావత్ సోన, భర్త నెనావత్ రాజు అనే మహిళకు మూడో లిస్టులో, ఇందిరమ్మ ఇల్లు మంజూ రు కావడం జరిగింది. అయితే నిర్మాణం మొదలు పెట్టేందుకు ఇందిరమ్మ కమిటీ నిర్ణయం మేరకు నెనావత్ సోన, ఇంటి నిర్మాణానికి ముగ్గు వేశారు. ముగ్గు వేసే స్టేజి పనులను పంచాయతీ సెక్రటరీ కంప్యూటర్ అప్రూవల్ చేయడం జరిగింది. ఇక్కడి వరకు కథ సాఫీగానే జరిగింది. తదనంతరం పంచాయతీ సెక్రటరీకి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కలవడంతో కథ అడ్డం తిరిగింది. అదే గ్రామానికి చెందిన వడిత్య సోన భర్త వడిత్య రాజు, అనే మహిళకు ఎలాంటి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదు. కానీ వడిత్య రాజు బేస్మెంట్ లెవెల్ ఇంటి నిర్మాణం చేశాడు. వడిత్య రాజు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు కావడంతో ఇంటిపేరు తప్పిస్తే, మిగతా భార్యాభర్తల పేర్లు ఇరువురి దంపతులవి ఒకే లాగా ఉండడంతో గ్రామపంచాయతీ సెక్రటరీ అధికార పార్టీ నాయకులు కలిసి అవినీతికి పాల్పడడానికి మార్గం సులభం అయింది. పంచాయతీ సెక్రటరీ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఒక్కటై, చట్ట విరుద్ధమైన పనులను పెట్టడానికి ప్రారంభించారు. నెనావత్ సోన భర్త నెనావత్ రాజుకు చెందిన ఇంటి ప్రొసిడింగ్



వడిత్య సోనా బేస్మెంట్

పత్రంపై సోన అనే మహిళ ఫోటోను అతికించి ఆమె నిర్మించిన బేస్మెంట్ లెవెల్ పనులను జరిగినట్లు కంప్యూటర్ అప్రూవల్ చేయడానికి పంచాయతీ సెక్రటరీ ప్రయత్నించింది. టెక్నికల్ ప్రాబ్లంతో కంప్యూటర్ యాక్సెప్ట్ చేసుకోలేదు. దాంతో గత్యంతరం లేక ఇంతకుముందు సేమ్ ఒకే పేరుతో మంజూరై ఉన్న నెనావత్ సోన భర్త నెనవత్ రాజు దగ్గరికి వెళ్లి, మీ భార్య సోన పేరు పై, ఇందిరమ్మ ఇల్లు మంజూరై ఉంది గనుక బేస్మెంట్ తో ఉన్న నా ఇంటి పేరు పై బిల్లు తీసుకుంటానని అనడంతో నెనావత్ రాజు నిరాకరించాడు. ఇప్పటివరకు కథ సుఖాంతంగా కాకపోగా




పెండింగ్‌లో ఉన్న నేనావత్ సోనా బిల్లు ప్రెసిడింగ్

ప్లానింగ్ బెడిసి కొట్టింది. దాంతో పంచాయతీ సెక్రటరీ, అధికార పార్టీ నాయకులు కలిసి మరో కొత్త పన్నాగం పన్నారు. అదే గ్రామపంచా యతీ చింతలకుంట తండాకు చెందిన నెనావత్ హెూబ్య నాయక్ తండ్రి మాణిక్య నాయక్ అనే వ్యక్తి వడితే సోన కు, సొంత తండ్రి, నెనావత్ హెూబ్య పేరు మీద ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయింది. దాంతో మనం ఏమనుకుంటే అది అవుతుందని భావించిన పంచాయతీ సెక్రెటరీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలిసి, కూతురు సోనీ కట్టిన ఇందిరమ్మ ఇంటిదగ్గర వడిత్య సోన తండ్రి హెూబ్యా నాయక్ ను బేస్మెంట్ దగ్గర ఫోటో దించి అప్లోడ్ చేశారు. దీంతో అత్త సొమ్ము అల్లుడికి దానం అన్న చందంగా మామ అంగీకారంతో అల్లుడికి బేస్మెంట్ బిల్లు అమలైనట్లు సమాచారం, ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లలో ఎలాంటి అవినీతికి తావు లేదని చెప్పుకొస్తున్న క్రమంలో పార్టీ నిర్వాహకులు చేసిన తప్పిదాలను వెనుకేసుకొస్తున్న తీరును ఏమనాలని పలు ప్రతిపక్ష నాయకులు విమర్శిస్తున్నారు. గ్రామాలలో నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు అందే విధంగా అధికార పార్టీ అధిష్టానం ఇప్పటికైనా కళ్లు తెరిచి నిరుపేదలకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు సూచిస్తున్నారు.

# ప్రజావాణికి 65 ఫిర్యాదులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 10):**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుదీర్, డిఆర్ఓ మంగ్లీ లాల్, ఆర్ డిఓవాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచ కుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ లెక్చరర్స్ పోస్టులకు

# దరఖాస్తులు ఆహ్వానం




**వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 10):**
సాంఘిక సంక్షేమ గురుకల పాఠశాల/కళాశాల బాలికలు మోమిన్ పేట్ బూరుగు పల్లి (పాత కలెక్టరేట్ ఆఫీస్) వికారాబాద్ జిల్లాలో తెలుగు, జంతు శాస్త్రం, రసాయన శాస్త్రం మరియు పి ఈ టి, సబ్జెక్టులలో జూనియర్ లెక్చరర్స్ పోస్టులు ఖాళీలు ఉనందువల్ల ఆసక్తి గల మహిళ అభ్యర్థుల నుండి ఆంగ్లంలో భోదించుటకు దరఖాస్తులు కోరనైన దని పాఠశాల మరియు కళాశాల ప్రిన్సి పాల్ ఉషాకిరణ్ ప్రకటనలో తెలిపారు. అర్హతలు:- జంతు శాస్త్రం రసాయన శాస్త్రం ఎంఎస్‌సి, బిఈడి తెలుగు ఏంఎ,బిఇడి, పిఇటి బి.పేడ్ అర్హతలు కలిగి ఉండాలన్నారు. అందుకుగాను 13-11-2025 గురువారము నాడు ఇంటర్వ్యూ మరియు డెమోస్ నిర్వహించబడునని తెలిపారు. ఆసక్తి గల మహిళా అభర్థులు దరఖాస్తు చేసుకో వలసిందిగా తదుపరి సమాచారం కోసం.6301013028, 798 1718918 నెంబర్లకు సంప్రదించాలని ఆమె కోరారు.

## కొడంగల్ అభివృద్ధి కోసం భాగస్వాములు కావాలి
## జేఏసీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల



**కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 10):**
కొడంగల్ అభివృద్ధి కోసం కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పోరాటంలో ప్రజలు భాగస్వాములు కావాలని జేఏసీ కో కన్వీనర్‌లు జీ.సురేశ్‌కుమార్, యు.రమేశ్‌బాబు, నరేందర్‌సింగ్ ఠాకూర్ కోరారు. సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మేము సైతం కొడంగల్ అభివృద్ధి కోసం వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జేఏసీ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటేడ్ గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలించకుండా కొడంగల్‌లోనే ఏర్పాటు చేయాలని నిరసనలు వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. విద్యాసంస్థలను కొడంగల్ లోనే ఏర్పాటు చేసేంత వరకు జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామన్నారు. కొడంగల్ అభివృద్ధి కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జేఏసీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భీమరాజు, మాసాని వెంకటయ్య, ఎస్ఎం.గౌసన్, షాకీర్, లోకేశ్, చంద్రశేఖర్, బాబుమీయ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఆహ్వానం



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 10) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శాంతినగర్ కాలనీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంల ప్రాంగణంలో శ్రీ లక్ష్మి గణపతి రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి రావాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు సోమవారం ఆహ్వాన పత్రికను అందజేసిన మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సంతోషి రాజిరెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13 ,14, 15 తేదీల్లో జరగబోయే శ్రీ లక్ష్మి గణపతి రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు రెడ్డప్ప, రాపోలు అశోక్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు ఉచిత నిత్య అన్నదానం..






మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 10): అయ్యప్ప స్వాములకు ఐడియల్ బిల్డర్స్ సురేష్ ఆద్వర్యంలో మణికొండ మున్సిపల్ అల్కాపూర్ టౌన్షిప్ రోడ్ నెంబర్ 13లో అయ్యప్ప స్వాములకు ఉచిత అన్నదానం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన ప్రసాదం అక్టోబర్ 26వ తేది నుండి 6 డిసెంబర్వరకు మధ్యాహ్నం 12.30 నిమిషాల నుండి అన్నదానం రాత్రి 8 నుండి 10 గంటల వరకు అల్పాహారం అందిస్తామని తెలిపారు. ఈనెల 13న గురువారం అయ్యప్ప మహపడిపూజ ఉంటుందని తెలిపారు. కేశవ గురుస్వామి ఆద్వర్యంలో పడిపూజ మహోత్సవం సన్నిదానం గురు స్వామి తిరుపతి రావు ఆద్వర్యంలో మహ పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తామని ప్రతి ఒక్క అయ్యప్ప స్వామి పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని అన్నారు.

# కుల వివక్షను ఎదుర్కోవడానికే దళిత ఆత్మగౌరవ పోరాటం

▶▶ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ ▶▶ సిజే పై దాడికి నిరసనగా నవంబర్ 17న ఛలో ఢిల్లీ

మహేశ్వరం,మేజర్న్యూస్(నవంబరు10): సీజే పై దాడి చేసి దళితుల ఆత్మగౌరవాన్నే కాకుండా న్యాయ వ్యవస్థ స్వతంత్రతను, గౌరవాన్ని రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీశారని దీనికి వివక్షతనే ప్రధాన కారణమని ఆ వివక్షతను ఎదుర్కోవడానికే నవంబర్ 17న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని ఢిల్లీకి యువతరం సిద్ధమై ఆత్మగౌరవ పోరాటంలో భాగం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు.

సోమవారం మండలంలోని కల్వకోల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్ని మాట్లాడుతూ... భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే దేశ వ్యవస్థలన్ని ఎలాంటి చర్యలకు ఉపక్రమించకుండా మౌనం వహించి అంటరానితనాన్ని ప్రదర్శించాయని అన్నారు. దేశ చట్టపరమైన వ్యవస్థలకు కూడా దళితులు అంటరానివారయ్యారని మండిపడ్డారు. గవాయి దళితుడు కావడం వల్లనే వ్యవస్థలన్నీ మౌనం వహించాయని , కానీ అదే స్థానంలో ఉన్నత వర్గాలకు చెందిన న్యాయమూర్తి ఉంటే ఇప్పటికే స్పందించి శిక్షలు వేసే వారని అన్నారు.దేశానికి అత్యున్నతమైన న్యాయ వ్యవస్థ అధిపతిగా ఉన్నా కూడా ఇంత కులవివక్షత పాటించడం అత్యంత అమానుషం అని అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని, పరిస్థితుల్లో రక్షణ ఎక్కడ ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల ఆత్మగౌరవ ఉద్యమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ వివక్షతను గట్టిగా ఎదుర్కోవడానికి ఈ నెల 17న మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఛలో ఢిల్లీకి



పిలుపునిస్తున్నామని, రాజ్యాంగ రక్షణ కోసం ,దళితుల మీద దాడులు ఎదుర్కోవడం కోసం ఎక్కడైతే దాడి జరిగిందో అక్కడే దేశానికి సంకేతనిద్దాం మన ఆస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని, న్యాయాన్ని కాపాడుకోవడం కోసం నవంబర్ 17న ఛలో డిల్లీకి దళితులు, పీడిత వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ, మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, మండల నాయకులు బక్కని అశోక్ మాదిగ, అనిల్ మాదిగ, జోగు నాగభూషణం మాదిగ, కల్లేపల్లి బాలరాజు మాదిగ, సుమన్ మాదిగ, సిద్ధులు మాదిగ, వరుణ్ మాదిగ, ఎర్ర నవీన్ మాదిగ, సుదర్శన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

▶▶ మాజీ ఎంపీ, ప్రభుత్వ సలహాదారుడు కె. కేశవరావు ▶▶ ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ పాఠశాల సందర్శన



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 10) : తెలంగాణలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని మాజీ ఎంపీ, ప్రభుత్వ సలహాదారుడు కె. కేశవరావు అన్నారు. సోమవారం మండలంలోని ఆరుట్ల గ్రామంలోని తెలంగాణ పబ్లిక్ పాఠశాలను రాష్ట్ర విద్యా కమీషన్ చైర్మెన్ ఆకునూరి మురళితో కలిసి ఆయన పరిశీలించారు. తరగతి గదులను పరిశీలించి, పాఠశాలలో వసతులు ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులతో మాట్లాడుతూ.. కార్పోరేట్ పాఠశాలలను తలదన్నే రీతిలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తల్లి దండ్రుల సహకారం ఉంటే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవచ్చన్నారు. ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాల పేరెంట్స్, కమిటీ సభ్యులు ఉపాధ్యాయుల పనితీరు అభినందనీయమన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి నెలా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాం నిర్వహించాలని సూచించారు. ఆయన వెంట ప్రొఫెసర్ పద్మజ, జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు, మండల విద్యాధికారి రాందాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్ గౌడ్, మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్దన్ రెడ్డి, చెన్నారెడ్డి గూడ మాజీ సర్పంచ్ చీమల జంగయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ ముదిరాజ్, పేరెంట్స్ కమిటీ సభ్యులు కంబాలపల్లి భాస్కర్, లాలగారి జంగయ్య, నూకం రాజు, చిందం శ్రీశైలం, జ్యోతి, పారిజాత,స్వాతి, గ్రామస్థులు మార సురేష్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



## ఆంధ్రప్రదేశ్‌లో అండర్ 11 బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ 2025




మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 10): యునె క్స్ సన్‌రైజ్ సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అండర్ 11 బ్యాట్మింటన్ చాంపియన్షిప్ 2025 కడపలో జరుగుతున్న టోర్నిలో మ్యాచ్‌పాయింట్ అకాడమి క్రీడాకారులు అందరు అద్భుతమైన ఆటతో డ్రాకు విజయం సాధించారని మ్యాచ్ పాయింట్ పౌండర్ మరియు చైర్మన్ వేణుముప్పాల అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల సింగిల్స్ విభాగంలో చెలూరి శాన్వి కృష్ణాజిల్లా క్రీడాకారిని దీప్తి మీద 30/6, కడప జిల్లా క్రీడా కారిని ప్రవస్తీ రెడ్డి మీద 30/06 గెలిచి మెయిన్ డ్రాకి అర్హత సాధించింది. బాయ్స్ సింగల్స్ విభాగంలో ధృవాన్ష్ రెడ్డి విశాఖపట్నం జిల్లా క్రీడాకారుడు హర్షవర్ధన్ మీద 30/25, కడప జిల్లాకు చెందిన రిషి కిరణ్ మీద 30/1 మరియు తుది పోరులో ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన బోయాజ్ మీద 30/26స్కోర్‌తో విజయం సాధించి మెయిన్ డ్రాలో చోటు దక్కించుకున్నారు. ప్రొఫెషనల్ క్రీడాకరులుగా చేయడం అంత సులభం కాదని, రోజుకు 9గంటలు నిరంతరంగా ప్రాక్టిస్ చేయాలని అన్నారు. వీరంతా మెయిన్ డ్రాకు అర్హత సాధించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం మ్యాచ్‌పాయింట్ కోచింగ్ టీమ్ కింతాడ హ్యాపీ వినోద్ మరియు గాదె సిద్దార్థ్‌రెడ్డి మరియు సనపతి శివ, అయ్యప్ప యశ్వంత్‌లను ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని అన్నారు.

# విద్యార్థి మహిమాన్వితకు సన్మానం



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 10): తెలంగాణ రాష్ట్ర స్థాయిలో టీచ్ ఫర్ చేంజ్ మరియు ఫేగా సిస్టమ్స్ లిమిటెడ్ సంస్థల ఆద్వర్యంలో నిర్వహించిన నృత్య పోటీల్లో మణికొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని మహిమాన్వితకి ప్రథమ బహుమతి లభించింది. ఈ ప్రతిభకు గుర్తింపుగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డి. హరిచందకి ఏసర్ ల్యాప్‌టాప్‌ని బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలలో మాజీ ఫ్లోర్ లీడర్ కె. రామక్రిష్ణారెడ్డి విద్యార్థిని కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యయులు ధశరథ్‌నాయక్, నార్సింగ్ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ డైరెక్టర్ ఏర్పుల కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకుడు శ్రవణ్‌కుమార్, గంగాధర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## కేశంపేట కేజీబీవీలో అధికారుల ఆకస్మిక తనిఖీ



కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 10): కేశంపేట కస్తూరిబా గాంధీ పాఠశాలలో సోమవారం ఇంచార్జ్ ఎంపిడిఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, ఇంచార్జ్ ఎంఈఓ చంద్రశేఖర్‌లు అకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు అంద జేస్తున్న భోజనాన్ని పరిశీ లించారు. విద్యార్థులకు పోష కాలతో కూడిన భోజనంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గౌసియాబేగం, పంచాయితీ కార్యదర్శి మల్లయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నోజిగూడలో అంగరంగ వైభవంగా శ్రీ జగదాంబ మాత, సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 10) :** పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలో నూతనంగా నిర్మించిన శ్రీ జగదాంబ మాత, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో సోమవారం ఉదయం వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ భక్తి శ్రద్ధలతో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. ప్రారంభంగా ప్రాతఃకాల పూజలు, మంటపదేవతా సహిత ప్రతిష్ఠాంగ హోమాలు, గర్తవ్యాసం నిర్వహించారు. అనంతరం పునర్వసు నక్షత్రయుక్త ధనుర్లగ్న సుముహూర్తంలో యంత్ర ప్రతిష్ఠ అనంతరం విగ్రహాల ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. తదుపరి కార్యక్రమంగా బలిహరణ, నేత్రోన్మీలన, మహా పూర్ణాహుతి, శిఖర కుంభాభిషేకం, మహా దాశీర్వచనం నిర్వహించగా, ఋత్వికులకు ప్రత్యేక సన్మానం కూడా చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, గిరిజన పెద్దలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ ప్రతిష్ఠోత్సవంలో పాల్గొన్నవారు.

ఆలయ కమిటీ చైర్మన్ గుగులోత్ గోవింద్ నాయక్, వైస్ చైర్మన్ విజయ్ సింగ్, ఆలయ ప్రెసిడెంట్ ఆంగోత్ సంతోష్ నాయక్, ప్రధాన కార్యదర్శి నానావత్ రాకేష్ నాయక్, ఉపాధ్యక్షులు విస్లావత్ రాము నాయక్, సభ్యులు విశ్లావత్ వినోద్ నాయక్, నానావత్ దేవుసింగ్ నాయక్, నానావత్ రాజు నాయక్, విశ్లావత్ రాజేష్ నాయక్, విశ్లావత్ ప్రశాంత్ నాయక్, శాశ్వత ట్రస్ట్ సభ్యులు నానావత్ బిక్కు నాయక్, నానావత్ జితేందర్ నాయక్, నానావత్ రెడ్యానాయక్, ధరావత్ కిరణ్ కుమార్, ధరావత్ థౌర్య నాయక్, గుగులోత్ తారసింగ్ నాయక్, విస్లావత్ జగన్ నాయక్, ఆంగోత్ లక్ష్మణ్ నాయక్, నానావత్ రమేష్ నాయక్, విస్లావత్ రాంసింగ్ నాయక్, విస్లావత్ లాలు నాయక్, విస్లావత్ రవి నాయక్, నానావత్ తారసింగ్ నాయక్, నానావత్ సంతోష్ నాయక్, విస్లావత్ రూప్ సింగ్ నాయక్, అంగోత్ విజయ్ కుమార్, నానావత్ సీతరాం నాయక్ తదితరులు.



# పెద్దేముల్ ప్రజావాణీకి ఒక్క పిర్యాదు...

## – ఎంపీడీఓ రతన్‌సింగ్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 10)ః** సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలో జరిగిన ప్రజా వాణీ కార్యక్రమంలో ఒక్క పిర్యాదు వచ్చిందని ఎంపీడీఓ రతన్‌సింగ్ తెలియచేశారు. ప్రతి సోమవారం జరుగు కార్యక్రమానికి తప్పకుండా అన్ని శాఖల అధికారులు హజరు కావాలన్నారు. ప్రస్తుతం నాలుగురు, ఐదుగరు శాఖల అధికారులు తప్ప ఎవరు హజరుకావడం లేదు. ముఖ్యంగా రెవెన్యూ, విద్యుత్, వైధ్య, వ్యవసాయ, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, అటవి శాఖతో పాటు పలు శాఖల అధికారులు జాడ లేకుండా పోయారు. సోమవారం జరిగిన ప్రజా వాణిలో కార్యక్రమంలో ఎంపీడీఓ రతన్‌సింగ్, ఎంఈఓ నర్సింగ్‌రావు, ఉపాధి హమి పోగ్రాం అధికారి నర్సింగ్‌రావు, మండల అంగన్‌వాడీ సుప్రవైజర్ సునిత, ఏపీఎం శివయ్యలు పాల్గోన్నారు. కాగ రెవెన్యూ శాఖ అధికారులతో పాటు పలు శాఖల అధికారులు నామ మాత్రంగా అప్పు డప్పుడు హజరవుతున్నారని పలు గ్రామాల




ప్రజలు అంటున్నారు. పలు సమస్యలపై పిర్యాదులు చేయాలన్నా ఆయా శాఖల అధికారులు లేనిది ఎవరికి పిర్యాదు చేయాలని పలు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజావాణీ ప్రారంభం నుండి ఇప్పటి వరకు పిర్యాదులు వచ్చిన ఏ ఒక్క సమస్య కూడ పరిష్కారం కావడం లేదని నాగులపల్లి, పెద్దేముల్, మంబాపూర్, ఇందూరు, తట్టెపల్లి, అడ్కిచెర్ల, మన్‌సాన్‌పల్లితో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు. కాగ ఇప్పటి వరకు విద్యుత్‌తో పాటు పట్టా పాసుబుక్, పెంక్షన్‌లపై పిర్యాదులు చేసిన నేటి వరకు ఒక్కటి అమలు కాలేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. ముఖ్యంగా పంట పోలాల్లో విద్యుత్ వైర్లు వ్రేలాడటం, ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద ఫీజులు సక్రమంగా లేక కరెంటు కట్ కావడంతో పాటు పలు సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్న తమ గోడు ఎవరికి చెప్పాలని రైతులు అంటున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ప్రజా వాణీ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గోనేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# జిల్లాలో యంగ్ ఓరేటర్స్ క్లబ్ బాలల దినోత్సవ వేడుకలు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 10)ః** వికారాబాద్ జిల్లాలో యంగ్ ఓరేటర్స్ క్లబ్ బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారము కలెక్టర్ చాంబర్‌లో యంగ్ ఓరేటర్స్ క్లబ్ బాలల దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించి యంగ్ ఓరేటర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైఓసి హాఫ్ ఇయర్లీ సోకేస్ ఆంగ్లంలో మాట్లాడడం మరియు ఏదైనా ఒక వస్తువును చూపిస్తూ మాట్లాడడం ఇతర వ్యక్తుల మధ్య సంభాషణ కార్యకలాపాలు, ప్రదర్శనలు చేయడం జరుగుతుందని, పిటీఎం మరియు ప్రజెంట్ టీచర్స్ మీటింగ్ సందర్భంగా పిల్లలు వాళ్ళ తల్లిదండ్రుల ముందు ఈ వైఓసి ప్రదర్శనలు ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలలో ఉన్న అన్ని ప్రాథమిక ఉన్నత, సెకండరీ మరియు వైఓసిలలో ఈ వైఓసి హాఫ్ ఇయర్లీ షోకాస్ జరుపుకుంటారని తెలిపారు.

ఈ కెజిబివి హాఫ్ ఇయర్లీ షోకాస్ అన్ని పాఠశాలలో నవంబర్ 14వ తేదీన అన్ని పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులను కార్యక్రమానికి ఆహ్వానిస్తూ విద్యార్థుల ప్రదర్శనలలో తల్లిదండ్రులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జరుపుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోస్టర్ ను ప్రాంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుదీర్, మైనారిటీ వెల్ఫేర్ అధికారి రాజేశ్వరి, జిల్లా విద్యాధికారి రేణుకాదేవి, అ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ విజయకుమార్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిఎం ఎచ్ఓగా డాక్టర్ డి. స్వర్ణకుమారి

- మూడేళ్లుగా కొనసాగిన ఇంచార్జ్ డిఎం ఎచ్‌ఓలు
- ఎట్టలకేలకు రెగ్యులర్ డీఎం ఎచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన డా. డి. స్వర్ణకుమారి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10)ః** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ డి స్వర్ణ కుమారి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సివిల్ సర్జన్ ప్రమోషన్లలో డాక్టర్ స్వర్ణ కుమారి వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నియమితులయ్యారు. గత మూడు సంవత్సరాలుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పదవి ఇన్చార్జిలతో కొనసాగగా ఎట్టకేలకు రెగ్యులర్ డిఎం ఎచ్‌ఓగా డాక్టర్ స్వర్ణ కుమారి నియమాకం అయ్యారు. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది, ఇంచార్జ్ డిఎం ఎచ్‌ఓ డాక్టర్ పవిత్రలు కలిసి డాక్టర్ స్వర్ణ కుమారికి స్వాగతం పలికి పూల గుచ్చము అందజేసి సత్కరించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ని అడిషనల్ కలెక్టర్లను కలిసి పుష్పగుచ్చం అందించారు.

# అందె శ్రీ అంత్యక్రియలకు అధికారుల స్థల పరిశీలన



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (నవంబర్, 10):** ప్రముఖ కవి, రచయిత, జయ జయహే తెలంగాణ జాతీ గేయ రచయిత డాక్టర్ అందె శ్రీ అంత్యక్రియలు నిర్వహించడానికి ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధి ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయం సమీపంలోని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరీ, డిసిపి పద్మజా రెడ్డి ఇతర అధికారులతో కలసి సోమవారం స్థల పరిశీన చేశారు. అందె శ్రీ సిద్దిపేట జిల్లా రేబర్తికి చెందినప్పటికి ఘటకేసర్ మున్సిపాలిటీ పరిధి ఎన్‌ఎఫ్సి నగర్‌లో సొంత ఇంటి నిర్మాణం చేస్తుండడంతో ఈ మేరకు అందె శ్రీ అంత్యక్రియలు ఘటకేసర్ లో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఈ మేరకు జిల్లా కలెక్టర్ మను చౌదర్, అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, డిసిపీ పద్మజారెడ్డి, ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి, తహసిల్దార్ చంద్రశేఖర్, ఏసిపి చక్రపాణి ఇతర అధికారులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయం సమీపంలోని సర్వే నంబర్ 579, 580లో దాదాపు అర ఎకరం స్థలం కేటాయించినట్లు అధికారులు తెలిపారు. మంగళవారం ఇక్కడ అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు అధికారలు పేర్కొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య



**కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య**

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 10)**

వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని తిరుమలాపూర్, అంతారం గ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రైతాంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. రైతులకు ఇచ్చిన మాటను అనుసరించి రైతు పండించిన ప్రతి గింజను కొంటమన్నారు. రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోవద్దన్నరు. ఈ కార్యక్రమంలో సీఈవో బక్కారెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య నాయకులు శివయ్య, డైరెక్టర్ కొండయ్య, నర్సింలు తదితరులు ఉన్నారు.

# గీత కార్మికులకు బకాయిలను చెల్లించాలని వినతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 10)ః గీత కార్మికులకు బకాయిలను వెంటనే చెల్లించాలని సోమవారం చేవెళ్ల మండల గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేవెళ్ల ఎక్సైజ్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు సుభాన్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, కృష్ణాగౌడ్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు రూ.11కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. గీత వృత్తిదారుల సంక్షేమానికి, ఆధునికరణ వనం పెంచడానికి 10ఎకరాల భూమి కేటాయించాలని, మెడికల్ బోర్డును రద్దు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

# నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### యూత్‌ఫర్ సేవా వాలంటరీ మొగిళ్ల శ్రీకాంత్

కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 10): నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలని యూత్ ఫర్ సేవా వాలంటరీ మొగిళ్ల శ్రీకాంత్ అన్నారు. ఉన్నత చదువులు అభ్యసించాలనే ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందిస్తుంది.ఆర్థిక సమస్యలు ఎదుర్కొనే వారి కోసం కేంద్ర ప్రభుత్వం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ అందిస్తోంది. దీనిలో భాగంగా సోమవారం మండలంలోని నేదునూరు మోడల్ స్కూల్, కందుకూరు బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూత్ పర్ సేవా సహకారంతో పరీక్షను సిద్ధం కావడానికి మెటీరియల్ అందించారు. ఈసందర్భంగా యూత్ పర్ సేవా వాలంటరీ మొగిళ్ళ శ్రీకాంత్ మాట్లాడుతూ... ఎంహెచ్ఆర్‌డి స్కీం కింద కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా లక్ష మంది విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్‌లు అందిస్తుందని, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. పరీక్షలో మెరిట్ సాధించిన విద్యార్థులకు నెలకు 1 వెయ్యి చొప్పున నాలుగు సంవత్సరాలు 9 నుండి 12 వ తరగతి వరకు ప్రభుత్వ విద్యసంస్థలో



చదువుతేనే ఈస్కాలర్ షిప్ వర్తిస్తుందని వివరించారు. దరఖాస్తు చేసుకోవాడానికి కుల,ఆదాయ పత్రాలు,7వ తరగతి 55 శాతం మార్కులు వచ్చి ఉండాలని వివరించారు. విద్యార్థులు మెరిట్ టెస్ రాసి స్కాలర్ పొందాలని కోరారు. ఇప్పటి వరకు దేవరకొండ, కల్వకుర్తి ప్రాంతాలలోని 30 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఇట్టి పథకం ద్వారా రెండు సంవత్సరాలలో 90 మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో వాలంటీరులు డిల్లీ అనిల్, ఊటు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలధారణ పరమ పవిత్రం

★పాదయాత్రగా శబరి తరలుతున్న మాలధారణ భక్తులకు వంటసామాగ్రి అందజేసిన నర్సప్పగూడ మాజీ ఉపసర్పంచ్ రవీందర్‌ముదిరాజ్



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 10): నిష్ట నియమాలతో చేపట్టే అయ్యప్ప మాలధారణ పరమ పవిత్రమైనదని నందిగామ మండలం నర్సప్పగూడ మాజీ ఉపసర్పంచ్ రవీందర్‌ముదిరాజ్ అన్నారు. భక్తులకు సహకారం అందించడం నేరుగా అయ్యప్పను దర్శించుకోవడం లాంటిదేనని ఆయన పేర్కొన్నారు. నర్సప్పగూడ నుండి సోమవారం శబరికి పాదయాత్రగా తరలుతున్న అయ్యప్పమాలధారణ భక్తులకు నర్సప్పగూడ మాజీ ఉపసర్పంచ్ రవీందర్‌ముదిరాజ్ సొంత నిధులతో వంట సామాగ్రిని కొనుగోలు చేసి అందజేశారు. ఈ సందర్భంగా మాలధారణ భక్తులతో కలిసి ఆలయంలో ఆయన అయ్యప్పకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గ్రామస్థులు, భక్తుల హరిహర నామస్మరణ మధ్య ఇరుముడులతో శబరికి



పాదయాత్రగా తరలుతున్న మాలధారణ భక్తులకు ఊరేగింపుగా మంగళహారతుల మధ్య సాగనంపారు. ఈ సందర్భంగా మాలధారణ భక్తులకు తోడ్పాటునిచ్చిన మాజీ ఉప సర్పంచ్‌ను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సప్పగూడ గ్రామానికి చెందిన అయ్యప్ప మాలధారణ గురుస్వాములు సురేష్, కావలి ప్రభాకర్‌యాదవ్, మాలధారణ భక్తులు శివ, అర్జున్, కె. రవి, రవితేజ, రవీందర్ గ్రామస్థులు, నాయకులు బాతుక లక్ష్మయ్య యాదవ్, బి.సుదర్శన్ గౌడ్, రవీందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్ల దందా!

- ఇక్కడ ఒక లెక్కుంది ప్రతి రిజిస్ట్రేషన్ కి ఒక రేటు ఉంది!
- డాక్యుమెంట్ రైటర్లతో కలిసి వసూళ్ల పర్వం
- చెయ్యి తడిపితే కానీ ఫైలు కదలదు

గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 10) రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి దందా యదేచ్ఛగా కొనసాగుతుంది! డాక్యుమెంట్ రైటర్లు సబ్ రిజిస్ట్రార్ కలిసి వసూళ్ల పర్వం కొనసాగిస్తున్నారు అని బాధితుడు ఆక్రోషం వెళ్లగక్కారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి రాజేంద్రనగర్ ఎస్ ఆర్ ఓ కార్యాలయం వద్ద ఉన్న డాక్యుమెంట్ రైటర్ ని సంప్రదించానని అన్నారు. తమ స్థలం రిజిస్ట్రేషన్ కొరకు రైటర్ వద్ద పత్రాలను అందజేసి రిజిస్ట్రేషన్ చార్జీలు డిడి ద్వారా చెల్లించాను అన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా తన స్థలానికి సంబంధించిన అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నప్పటికీ. ప్రభుత్వ నిబంధనల ప్రకారం డిడి రుసుము చెల్లించినప్పటికీ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమిటని డాక్యుమెంట్ రైటర్ ని ప్రశ్నించగా? రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొరకు తమకు కొంత ఫీజు తీసుకుంటామని .మిగతా డబ్బులు కార్యాలయంలోని సబ్ రిజిస్టర్ తో సహా అన్ని విభాగాలలో అందజేయాలని అన్నారు. తాను అంత డబ్బు ఇచ్చుకోలేనని తెలిపినప్పటికీ. అదనంగా డబ్బు ఇస్తేనే రిజిస్ట్రేషన్ జరుగుతుందని తనకు తెలపడంతో. చేసేది ఏమీ లేక తన రిజిస్ట్రేషన్ ఆగిపోతుందన్న ఆందోళనలో డాక్యుమెంట్ రైటర్




అడిగినంత డబ్బును ముట్ట చెప్పానని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో నిబంధనల ప్రకారం జరగవలసిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ. లంచాలు ఇస్తే గాని జరగడం లేదని అసహనం వ్యక్తం చేశారు. బహిరంగంగానే వినియోగదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఒక్క స్థలానికి ఒక్కో రేటు చొప్పున లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. డాక్యుమెంట్ రైటర్లు సబ్ రిజిస్టర్ కలిసి వసూళ్ల పర్వానికి తెగపడ్డారన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని రాజేంద్రనగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి రహిత కార్యాలయంగా చేయాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించాలి : సిడిపిఓ శాంతి రేఖ






ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 10) : విద్యార్థినీ విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఐసిడిఎస్ సిడిపిఓ శాంతి రేఖ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీడీపీవో హాజరై మాట్లాడుతూ మత్తు పదార్దాలు తీసుకోవడంవలన జరిగే అనర్థాలను, నష్టాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థినిలు మత్తు పదార్థాల పట్ల జాగ్రత్త గా ఉండాలని ఆమె అవగాహన కల్పించడంతోపాటు,బాల్యవివాహలు చేసుకోవడం వల్ల కలిగే దుష్పరిణామాలు, చట్టాలు,చట్టపరమైన చర్యలపై వారికి అవగాహనా కలిపించారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి తాము అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ దిశగా పయనించాలని సూచించారు. యువత డ్రగ్స్ కు బానిసలుగా మారి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం డ్రగ్స్ పై అవగాహన కల్పించె వాల్ పోస్టర్లను ఉపాధ్యాయులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమములో ఏఎస్ఐ రాంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, సూపర్వైజర్ అనిత, అంగన్వాడీ టీచర్స్ రజిత, ధనలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## హన్మంత్‌రెడ్డికి సేవారత్న అవార్డు




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 10)ః చేవెళ్ల మండలం కమ్మెట గ్రామ సర్పంచ్‌గా 2015నుంచి 2019 వరకు గ్రామంలో పలు సేవా, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి నందుకు బహుజన సాహిత్య అకాడమీ గుర్తించి కమ్మెట మాజీ సర్పంచ్ పట్లోళ్ల హన్మంత్‌రెడ్డి సేవారత్న అవార్డుకు ఎంపికయ్యారు. సోమవారం బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ సేవారత్న అవార్డు అందజేశారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ....తనకు ఈ అవార్డు రావడంతో మరింత బాధ్యత పెంచిందని, చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామాభివృద్ధికి మరింత కృషి చేస్తాని చెప్పారు.మునుముందు మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహిస్తానని, తనపై నమ్మకం ఉంచి అవార్డు అందించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ అవార్డు గ్రామానికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా తాజామాజీ సర్పంచ్ తులసీరాజ్‌కు ఉత్తమ సర్పంచ్ అవార్డు అందజేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గోనె కరుణాకర్‌రెడ్డి, నాయకులు సురేందర్‌గౌడ్, బాలకృష్ణ, ఆంజనేయులుగౌడ్, రాంచంద్రయ్య, వెంకటేష్, సంపత్‌కుమార్, బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అవార్డుల కమిటీ సభ్యులు కడమంచి ఆనంద్ తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 10): కేశంపేట మండల కేంద్రం నుంచి కాకునూరు వెళ్లే ప్రధానరోడ్డుపై సోమవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో బైక్‌పై నుంచి పడి వ్యక్తి మృతి చెందినట్లు సీఐ నరహరి తెలిపారు. మండల పరిధిలోని పాపిరెడ్డిగూడకు చెందిన అబ్బి మల్లేష్(45) అనే వ్యక్తి మోటార్ బైక్ (ఏపి 28 ఏటి0312)పై కాకునూరులోని తన బంధువుల ఇంటికి వెళుతుండగా రోడ్డుపై ముందుగా సైకిల్ మీద వెళ్తున్న వ్యక్తిని తప్పించబోయి ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. మల్లేష్‌కు తలకు తన బైక్ హ్యాండిల్ తగిలి తీవ్ర రక్త గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనపై మృతుని చిన్నాన్న అబ్బి బిక్షపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు.



# గుట్టుచప్పుడు కాకుండా మట్టి దందా!

● మేడ్చల్ పరిసరాల్లో మట్టి మాఫియా మళ్లీ రెచ్చిపోతోంది
● అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్


రావల్ కోల్ లోని ప్రభుత్వ భూములు ఏదేక్షగా మట్టి తవ్వకాలు

**మేడ్చల్,మేజర్ న్యూస్, (నవంబర్, 10):**
రాత్రి వేళల్లో అధికారులు లేని సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ మట్టిమాఫియా మళ్లీ చెలరేగింది. గుట్టుచప్పుడు కాకుండా ట్రాక్టర్లతో ట్రిప్పులు సాగిస్తూ, అనుమతులు లేకుండా భూముల నుంచి ఎర్రమట్టిని తవ్వి అక్రమంగా తరలిస్తున్నారు. శనివారం, ఆదివారం రాత్రులలో ఈ దందా మరింత ఊపందు కోవడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలోని ప్రైవేట్ వెంచర్ వద్ద ఆదివారం రాత్రి 10 గంటల తర్వాత తవ్వకాలు మొదలై, తెల్లవారుజామున వరకు ట్రాక్టర్లతో మట్టి రవాణా సాగిందని గ్రామస్థులు తెలిపారు. ఇదే విధంగా రావల్‌కోల్ గ్రామం పరిసరాల్లో సిండికేట్‌గా ఏర్పడిన మట్టి మాఫియా వయా మునిరాబాద్ మార్గంగా మట్టిని తరలించినట్లు సమాచారం.

**అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి:**
చర్యలు తీసుకోవాల్సిన మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖలు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. స్థానిక నాయకుల అండదండలతో మాఫియా మరింత దూకుడుగా వ్యవహరిస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. క్రింది స్థాయి అధికారులకు 'మామూలు' చెల్లించి వ్యవహారం సర్దుబాటు చేసుకుంటున్నారని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతూ, "మట్టిమాఫియాపై ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి రాత్రివేళల్లో అక్రమ తవ్వకాలపై తక్షణ తనిఖీలు జరపాలి" అని విజ్ఞప్తి చేస్తున్నారు.

**నిర్మాణాల బూమ్ – మట్టిమాఫియాకు బంగారు బాట:**


రావల్ కోల్ గ్రామంలో కుప్పలుగా పోసి ఉంచిన మట్టి

ప్రస్తుతం మేడ్చల్ పట్టణం, గుండ్లపోచంపల్లి, పూడూర్, రాజుబొల్లారం, నూతనకల్, బాసరేగడి, ఒంటి గ్రామాల పరిధిలో గోదాములు, కంపెనీలు, ప్రైవేట్ వెంచర్లు, ఇళ్లు భారీ స్థాయిలో నిర్మాణంలో ఉన్నాయి. మట్టికి పెరిగిన డిమాండ్‌ను ఆసరాగా తీసుకొని మాఫియా ప్రభుత్వ భూములను పీక్కుతింటోంది. అడ్డుకునే ప్రయత్నం చేసే ప్రజలపై రాజకీయ ఒత్తిడులు తెచ్చి మౌనం చేయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మట్టి దందా పట్ల ప్రజలు తీవ్రంగా స్పందిస్తూ, అధికారుల మౌనం పరోక్ష ప్రోత్సాహమనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.


కిష్టాపూర్‌లోని ప్రైవేట్ వెంచర్ నుండి రాత్రి పది తర్వాత ఎర్రమట్టి తవ్వకాలు

# భక్తి మార్గం మానసిక శాంతికి దారి

: సామల సందీప్ రెడ్డి ● ఆలయా అభివృద్ధికి రూ.6 లక్షల విరాళం



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 10):**
భక్తి, ఆధ్యాత్మికత మానవుడికి మానసిక శాంతి, స్థైర్యం అందిస్తాయని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, ఎస్.వై.ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలో నూతనంగా నిర్మించిన శ్రీ జగదాంబ మాత, శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో సోమవారం ఆయన పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అభివృద్ధి కోసం రూ.6 లక్షలను ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ మానవుడి నిత్యజీవితంలో దైవభక్తి తప్పనిసరి భాగమై ఉంటే, మానసిక ప్రశాంతత పెరిగి, అనుకున్న కార్యాలు సాఫల్యాన్ని సాధిస్తాయని పేర్కొన్నారు. భక్తి మనిషిని నైతికంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిపిస్తుందని అన్నారు. సమాజ అభ్యున్నతి, ధార్మిక అభివృద్ధి కోసం ఎస్.వై.ఆర్ ఫౌండేషన్ నిరంతరం సేవలు అందిస్తోందని, పేద విద్యార్థుల ఉన్నత విద్యకు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా నిలుస్తున్నట్టు వివరించారు. మున్సిపాలిటీ ప్రజలందరిపై భగవంతుని ఆశీస్సులు నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుగులోత్ గోవింద్ నాయక్, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, జితేందర్ నాయక్, రాకేష్, సంతోష్, విజయ్ సింగ్, ప్రశాంత్, వేణు, ఎస్.వై.ఆర్ ఫౌండేషన్ సభ్యులు, టీం ఎస్.ఎస్.ఆర్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ నూ అందజేసిన పాండు నాయక్

**దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10):** మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల బడేంపల్లి తండా పాఠశాలలో స్పోర్ట్స్ డ్రెస్ నూ తండా వాసులు పాండు నాయక్ (ప్లంబర్ వర్కర్) అందజేశారు. వారిని దోమ మండల విద్యాధికారి వెంకట్ అభినందించారు. ప్రతి పాఠశాలలో దాతలు ముందుకు వచ్చి విద్యార్థులను విద్య పరంగా అనేక విధాలుగా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఇప్పటికే దోమ మండలం లో చాలా పాఠశాలలో అనేక మంది దాతలు నోట్ బుక్స్ ,పెన్స్, టీవీ, ప్రొజెక్టర్,చెర్స్, యూనిఫామ్, సుజ్, టై బెల్ట్, లాంటివి అందించారు. ఇలా నిరుపేద విద్యార్థులకు విద్య మెటీరియల్ డోనేట్ చేయడం ద్వారా విద్యార్థులకు ఉన్నత చదువులకు సహకరించిన ప్రతి ఒక్కరికి మండల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బడేంపల్లి తండా ప్రధానోపాధ్యాయులు తిరుమలేష్ ఉపాధ్యాయులు గోరి బేగం, బడేంపల్లి ప్రధానోపాధ్యాయులు విజయకుమార్, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల బడెంపల్లి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కిష్టాపూర్ కాంప్లెక్స్ సీఆర్ పీ రెడ్యానాయక్ గ్రామ పెద్దలు విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.



# మల్లేపల్లి లో గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10):** దోమ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొనీ, వారికి శుభాకాంక్షలు తెలిపిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దోమ మాజీ జడ్పీటీసీ నాగి రెడ్డి ,దోమ వైస్ ఎంపీపీ మల్లేశం ,పరిగి మండల బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, కృష్ణారెడ్డి మల్లేపల్లి మాజీ సర్పంచ్ దొడ్ల అంజలయ్య, నారాయణ నాయక్, మంతటి రాజు, పెంటయ్య, బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భౌతిక దేహానికి నివాళులు

## తెలిపి కుటుంబ స్తుభ్యులను పరామర్శించిన కెఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 10):
దోమ మండలపరిధిలోని బొంపల్లి గ్రామంలో రంగప్పగారి కృష్ణారెడ్డి తనయుడు రంగప్పవిజయ్ కుమార్ రెడ్డి ఆదివారం సాయం త్రం అనారోగ్య కారణం వల్ల మరణించారు. ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి భౌతిక దేహాని కి నివాళులు తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించిన కెఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి,కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా హెచ్.పీ గ్యాస్ కనెక్షన్ పొందినవారు ఈ కేవైసీ పూర్తి చేయించుకోవాలి

● దోమ హెచ్.పి గ్యాస్ డీలర్ జి. విషవర్ధన్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 10): గడిచిన రెండు విడతలలో ఉజ్వల యోజన పథకం కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్ పొంది, ఈ కేవైసీ చేయించుకోని వారు త్వరగా హెచ్.పి కార్యాలయాన్ని సంప్రదించి మీ ఈకేవైసీ పూర్తి చేసుకోగలరని దోమ హెచ్.పి గ్యాస్ డీలర్ జి. విషవర్ధన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేవైసీ లేనిచో మీ కనెక్షన్ రద్దు చేయబడు తుందని, ప్రభుత్వానికి చెందిన సిలిండర్, రెగ్యులేటర్ తిరిగి కంపెనీ తరపున రికవరీ చేసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉజ్వల యోజనకు సంబంధించి ఉచిత గ్యాస్ కనెక్షన్ పొంది చనిపోయిన వారు వారి యొక్క కుటుంబ సభ్యులలో ఒకరికి మార్చుకొనుటకు ప్రభుత్వం తరఫున మా కంపెనీ అవకాశం ఇవ్వడం జరిగింది. ఉచిత గ్యాస్ కనెక్షన్ పొంది చనిపోయి ఉన్న కుటుంబాల నుండి చనిపోయిన వ్యక్తి యొక్క మరణ ధ్రువీకరణ పత్రం తీసుకొని మా హెచ్.పీ గ్యాస్ కార్యాలయంలోసంప్రదించాలన్నారు. ఎవరి పేరు మీద మార్చుకుంటారో వారి యొక్క ఆధార్ కార్డు అదేవిధంగా బ్యాంకు అకౌంట్ బుక్ రెండు ఫోటోలు తీసుకొని రావాలని, ఈ అవకాశాన్ని ఈ నెల చివరి వరకు వినియోగించుకొనుటకు అవకాశం ఉందని దోమ హెచ్.పి గ్యాస్ డీలర్ జి. విషవర్ధన్ రెడ్డి తెలియజేశారు.



# చేయి చేయి కలుపుదాం నిరుపేదల పెళ్లిళ్లకు సహాయం అందిద్దాం

## పేదింటి అమ్మాయి పెళ్ళికి ఉప్పల వెంకటేష్ సహకారం

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 10) : జీవితంలో ఎంత సంపాదించినా అందులో కొంత బాగం తోటివారికి సహకారం అందించాలన్న సంకల్పంతో ఉప్పల చారటబుల్ ట్రస్టు స్థాపించి, విద్యా, వైద్యం, ఉపాధి, నిరుపేదలకు సొంతింటి కళలకు సహకారం అందిస్తు గ్రామ స్థాయి నుండి ప్రారంభించినసేవలు నేడు కల్వకుర్తి నియోజక వర్గాంలోని అన్ని గ్రామాల ప్రజలకు ఉప్పల వెంకటేష్ అందిస్తున్న సేవలు ఎలకట్టలేనివని మండల ప్రజలు కొనియాడుతున్నారు. మండల పరిదిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన పబ్బతి యశోదా శ్రీనివాసు దంపతుల కుమార్తె హారిక వివాహానికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్, మిషన్ భగీరత మాజీ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ ను కలువగా పేదింటి ఆడబిడ్డ వివాహానికి తన వంతు సహకారాన్ని అందించడానికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు సహకారంతో 25వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్బంగా హారిక తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కూతురు వివాహాము గురించి తెలియజేసిన వెంటనే స్పందించి ఆర్థికంగా సహకరించిన ఉప్పల వెంకటేష్‌కు యశోద శ్రీనివాస్ దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విరేష్, పవన్‌కుమార్‌రెడ్డి, బుచ్చిబాబు, తదితరులు పాల్గోన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో.. అధికారులు మరింత శ్రద్ధ తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి





రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 10) : ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు మరింత శ్రద్ధ కనబర్చాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి 29 విజ్ఞప్తులను స్వీకరించారు. బాల్యవిహాలను ఆపాలని వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో, గురకులాల్లో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని తెలిపారు. జిల్లాలో బాల్యవివాహాలను అరికట్టాలని, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తనఖా పేరుతో కొనుగోలు రిజిస్ట్రేషన్ చేసుకున్న రియల్ ఎస్టేట్ బ్రోకర్లను కఠినంగా శిక్షించాలి

- భిక్షాటన చేస్తూ బాధిత రైతుల వినూత్న నిరసన
- బాధిత రైతులకు మద్దతు తెలిపిన పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్




**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 10)** భూమి తనఖా పేరుతో కొనుగోలు చేసుకున్న రియల్ ఎస్టేట్ బ్రోకర్లను కఠినంగా శిక్షించి మా భూములు మాకు ఇప్పించాలంటూ బాధిత రైతులు భిక్షాటన చేస్తూ వినూత్న నిరసన తెలిపారు. కుల్కచర్ల మండలం పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన పాండు, రాజు, తదితర బాధిత రైతులు అక్రమంగా తమ భూములు కాజేసిన రియల్ ఎస్టేట్ బ్రోకర్ల చెర నుండి తమను కాపాడాలని మా భూములు మాకు ఇప్పించాలంటూ వేడుకుంటూ బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. మా భూములు మాకు రిజిస్ట్రేషన్ చేయకపోతే చావే శరణ్యమంటున్న రైతన్నలు ఆవేదన వ్యక్తంచేశారు. తమ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్ చేశారు. తనఖా పేరుతో 2024 నవంబర్ లో భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న బ్రోకర్లు, మార్టిగేజ్ చేసిన డబ్బులు ఇవ్వమంటే మొహం చాటేసారని రైతులు తెలిపారు. ఈ క్రమంలో తాము చేసింది మార్టిగేజ్ కాదని తమను మాయ మాటలతో మోసం చేసి చెల్లని చెక్కులు ఇచ్చి కొనుగోలు కింద రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టు ఆలస్యంగా తెలుసుకున్నామని రైతులు వాపోయారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన నిఖిల్ రెడ్డి, రామ్ నాయక్, మనోజ్ అనే వ్యక్తులు మార్టిగేజ్ చేసుకొని డబ్బులు ఇస్తామని మోసం చేసి దేవి రెడ్డి రత్నమ్మ పేరిట సేల్ డీడ్ చేశారని కుల్కచర్ల తహశీల్దార్ కు,పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన ఆరు నెలలకు అసలు నిందులను కాకుండా మధ్యవర్తులను పోలీసులు రిమాండ్ చేశారంటూ రైతుల ఆరోపణ చేశారు. అసలు నిందితులను పట్టుకొని తమ భూమి తమ పేరిట రిజిస్ట్రేషన్ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు, పిఎన్పిఎస్ మండల అధ్యక్షుడు హరికృష్ణ, నాయకులు గడుసు మైపాల్, దండు శివ తదితరులు రైతులకు మద్దతు తెలిపారు.

# బీమా ప్రతి ఒక్కరి జీవితానికి ధీమా

## ప్రతి ఒక్కరు ముందు జాగ్రత్తగా భీమాని కలిగి ఉండాలి : జిల్లా ఎస్పి కె. నారాయణ రెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 10): వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఎచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, బజాజ్ వారి ఆద్వర్యంలో వికారాబాద్ జిల్లా పోలీసు హోం గార్డ్స్ కి ప్రమాద భీమా మరియు ఆరోగ్య భీమా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమలో సంబందిత బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ.. ఎచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లో హోమ్ గార్డ్స్ శాలరీ అకౌంట్ కలిగి ఉండి, నెలలో కనీసం ఒకసారైనా ఎచ్‌డిఎఫ్‌సి ఎటిఎం కార్డు ఉపయోగించి ఏదైనా కొనుగోలు జరిపి ఉన్నప్పుడు, అకౌంట్ హోల్డర్స్ ఎద్దైన ప్రమాదం జరిగి మరణిస్తే వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు 40 లక్షల రూపాయలు పొందవచ్చు అని తెలిపారు. అధేవిధంగా బజాజ్ అలియాన్స్‌లో ప్రతి సంవత్సరం 11650 రూపాయలు హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తే కుటుంబం లోని నలుగురు (భార్య/భర్త తో పాటు ఇద్దరు పిల్లలు) సభ్యులకు భీమా వర్తిస్తుందని, ఎద్దైన ప్రమాదం జరిగితే సభ్యులకు 33 లక్షల రూపాయల వరకు ఆరోగ్య భీమా వర్తిస్తుందని తెలిపారు. అధే విధంగా ప్రతి సంవత్సరం 10000 రూపాయల వరకు సభ్యులకు ఓపిడి సదుపాయం ఉంటుందని చెప్పారు. అనంతరం జిల్లా ఎస్పి శ్రీ కె.నారాయణ రెడ్డి మాట్లాడుతూ... ప్రమాదాలు ఎప్పుడైనా ఊహించకుండా వస్తాయని ప్రమాదాలు జరిగినప్పుడు ఇలాంటి బీమా సౌకర్యాలు కలిగి ఉండకపోతే ఆర్థికంగా మరియు మానసికంగా సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు ముందు జాగ్రత్తగా భీమాని కలిగి ఉండాలని బీమా ప్రతి ఒక్కరి జీవితానికి ధీమా కలిగిస్తుందని తెలిపారు. జీవిత బీమాలు కలిగి ఉండడం వల్ల కుటుంబ యజమాని మరణిస్తే అతనిపై ఆధారపడ్డ వారికి ఆర్థిక సహాయం చేకూరుతుందని తెలిపారు. పైన తెలిపిన విధంగా ప్రతి ఒక్కరూ బ్యాంకు వాళ్ళు ఇచ్చే మరియు ఇన్సూరెన్స్ కంపెనీలు కల్పించే సదుపాయాలను దృష్టిలో ఉంచుకొని ఎవరి ప్రోద్బలం లేకుండా స్వచ్ఛందంగా భీమా చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆర్థిక క్రమశిక్షణను పాటించాలని ఎవరు కూడా ఆశపడి సులభంగా డబ్బు సంపాదించాలనే కోరికతో మట్కా,జూదం,ఆన్లైన్ గేమ్స్,లాటరీ, వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ బి. రాములు నాయక్, ఏ ఆర్ డిఎస్పి వీరేష్, సత్యనారాయణ రావు వైస్ ప్రెసిడెంట్, పృథ్వి అంబాటి. వైస్ ప్రెసిడెంట్ ఎచ్‌డిఎఫ్‌సి ఎం. బాలకృష్ణ మేనేజర్ ఎచ్‌డిఎఫ్‌సి, ప్రకాష్ రెడ్డి రీజనల్ హెడ్ ఎచ్‌డిఎఫ్‌సిఇఫ్ఫ్, కే పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన మైసిగండి బ్రహ్మోత్సవాలు

★ఉత్సవాల చివరిరోజు శాఖాంబరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

★అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన వివిధ ప్రాంతాల భక్తులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 10): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయ, శివాలయరామాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిశాయి. ఈనెల 6 నుండి కొనసాగిన బ్రహ్మోత్సవాలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు, దేవాదాయశాఖ కమీషనర్ హరీష్ దంపతులతో పాటు జిల్లా నలుమూలల నుండి వివిధ ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల చివరిరోజున మైసమ్మ దేవత భక్తులకు శాఖాంబరి దేవి అలంకారంతో దర్శనమివ్వగా ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళి, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలతల ఆధ్వర్యంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఉత్సవ నిర్వాహకులు అరుణ్‌నాయక్, భాస్కర్ నాయక్, ఆలయ అర్చక, ఉద్యోగులు మాధారం యాదగిరిగౌడ్, బి. చంద్రయ్య, బీచ్యనాయక్, భాను ప్రకాష్, వెంకటరమణ, కృష్ణ , శ్రీనివాస్, రాములు వివిధ ప్రాంతాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఎం.సి పరిశ్రమల్లో అలజడి

● మూడు రోజుల 'డిస్పాచ్ హాలీడే'తో ఉత్పత్తి నిలిపివేత

● ఉత్పత్తి ఖర్చులు పెరిగి, ధరలు స్థిరం - ఆర్థిక ఒత్తిడిలో యూనిట్లు ● అసోసియేషన్ అధ్యక్షుడు పైళ్ల మోహన్ రెడ్డి

**మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్, 10):** తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఆర్.ఎం.సి (రెడీ మిక్స్ కాంక్రీట్) పరిశ్రమలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయి. ఉత్పత్తి ఖర్చులు భారీగా పెరగడం, రవాణా ఛార్జీలు ఆకాశాన్ని తాకడం, రాయల్టీ భారం పెరగడంతో అనేక యూనిట్లు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. మార్కెట్లో కాంక్రీట్ ధరలు స్థిరంగా ఉండిపోవడంతో పరిశ్రమలు నష్టాలతో నడుస్తున్నాయని పరిశ్రమల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో పరిశ్రమల మనుగడ కోసం ఆర్.ఎం.సి మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం అర్ధరాత్రి నుండి మంగళవారం అర్ధరాత్రి వరకు 'డిస్పాచ్ హాలీడే' ప్రకటించింది. పరిశ్రమల ఆత్మరక్షణ చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అసోసియేషన్ పేర్కొంది.

సోమవారం మేడ్చల్ గండిమైసమ్మలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు పైళ్ల మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిడి బాల్ రెడ్డి పరిశ్రమల సమస్యలపై మాట్లాడారు.

ఈ మీడియా సమావేశంలో అధ్యక్షుడు మోహన్ రెడ్డి మాట్లాడుతూ,... "ఇటీవలి కాలంలో క్రషర్ రాయల్టీ, రవాణా ఖర్చులు, మైన్స్ లోడింగ్ సమస్యలు గణనీయంగా పెరిగాయి. ఉత్పత్తి వ్యయాలు విపరీతంగా పెరుగుతున్నా, కాంక్రీట్ ధరలు పెరగకపోవడంతో పరిశ్రమలు రోజురోజుకూ నష్టాల్లో కూరుకుపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో చిన్న, మధ్యతరహా యూనిట్లు ఉత్పత్తిని పరిమితంగా చేయక తప్పడం లేదు" అన్నారు. "ఇలాగే కొనసాగితే చిన్న ప్లాంట్లు మూసివేయాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ప్రభుత్వం మరియు సంబంధిత శాఖలు రాయల్టీ, రవాణా రేట్లు, ఉత్పత్తి వ్యయాలపై సమీక్ష జరిపి తగిన చర్యలు తీసుకోవాలి. ఇది ధరల పెంపు కోసం కాదు, పరిశ్రమల మనుగడ కోసం తీసుకున్న ఆత్మరక్షణ చర్య" అని స్పష్టం చేశారు.



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిడి బాల్ రెడ్డి మాట్లాడుతూ,.. "ప్రస్తుతం ఆర్.ఎం.సి పరిశ్రమలు క్లిష్ట దశలో ఉన్నాయి. ఉత్పత్తి ఖర్చులు, రవాణా రేట్లు పెరగడంతో పాటు రాయల్టీ విధానంలో మార్పులు లేకపోవడం పరిశ్రమలపై తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని తెచ్చింది. ప్రభుత్వం తక్షణమే ఈ అంశాలపై సమీక్ష జరిపి ఉపశమనం కలిగించాలి" అని డిమాండ్ చేశారు.

అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ,.. "డిస్పాచ్ హాలీడే పరిశ్రమల ఆత్మరక్షణ దిశగా సరైన చర్య. ఇది ధరల నియంత్రణ కోసం కాదు, పరిశ్రమల ఆర్థిక స్థిరత్వం కోసం తీసుకున్న నిర్ణయం. ప్రభుత్వం పరిశ్రమల సమస్యలను సీరియస్‌గా తీసుకోవాలి. స్పందించకుంటే భవిష్యత్‌లో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవు. పరిశ్రమల మూతపాటు పరిస్థితి తలెత్తే ప్రమాదం ఉంది" అని హెచ్చరించారు.

రాష్ట్రవ్యాప్తంగా జోన్ల వారీగా యజమానులతో చర్చించి అందరి ఏకాభిప్రాయంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు.

ఇదిలా ఉండగా, ఈ రోజు జరగనున్న అసోసియేషన్ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.

ఈ కార్యక్రమంలో పరిశ్రమల ప్రతినిధులు కనుకుల హన్మంత్ రెడ్డి, చక్రపాణి, సురేందర్ రెడ్డి, చంద్రశేఖర్, నవీన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, రాఘవ రెడ్డి, నరేందర్ కుమార్, ప్రవీణ్ రెడ్డి, ప్రమోద్ కుమార్, సిద్దా రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

● రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం ● టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



**శామీర్ పేట,మేజర్ న్యూస్ (నవంబర్10):** రైతును రాజుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఉన్నారు.సోమవారం శమీర్ పేట సొసైటీ ఆధ్వర్యంలో మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్, ఉద్దె మర్రి, గ్రామాల్లో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, సొసైటీ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు.

సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలను అమలు చేస్తుందని, రైతులు సమయానికి ధాన్యం విక్రయించుకోవాలని, ప్రతి రైతుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్య, సొసైటీ డైరెక్టర్లు బావ్ సింగ్, నర్సిములు గౌడ్, మాజీ సర్పంచులు సింగం ఆంజనేయులు, చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి, పట్టా బాల నరసింహ, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, వంగా లక్ష్మా రెడ్డి బండి జగన్నాథం,నేమూరి విష్ణు గౌడ్, గుర్రం బస్వా రెడ్డి, సతీష్ రెడ్డి, నందు గౌడ్, రాజేంద్రప్రసాద్ గౌడ్, ఉద్దె మర్రి, లక్ష్మాపూర్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి వెంకటేష్, కటికల గోపి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ పట్టణంలో తాగునీటి ఎద్దడి తీవ్రం

● కలెక్టర్‌కు బీజేపీ నాయకుల వినతిపత్రం

● ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ మను చౌదరికి వినతిపత్రం సమర్పణ



**మేడ్చల్, మేజర్ న్యూస్, (నవంబర్, 10):** మేడ్చల్ పట్టణంలో కొనసాగుతున్న తాగునీటి సమస్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఎండాకాలం రాకముందే నీటి ఎద్దడి ప్రారంభమైంద ని, రోజువారీ అవసరాలకే నీరు అందక ప్రజలు బకెట్లు, కుండలతో తిరుగుతున్న పరిస్థితి నెలకొన్నదని బీజేపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు గానీ, భగీరథ అధికారులు గానీ స్పందించకపోవడంతో ఈ సమస్యను ప్రజల తరఫున పరిష్కరించాలని కోరుతూ బీజేపీ నాయకులు సోమవారం మేడ్చల్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరికి వినతిపత్రం సమర్పించారు. గతంలో కూడా రెండుసార్లు నీటి సమస్యపై వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈసారి అయినా తక్షణ చర్యలు తీసుకోవాలని బీజేపీ సీనియర్ నాయకురాలు శైలజ హరినాథ్ కలెక్టర్‌ను విన్నవించారు.

సమస్యపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ మను చౌదరి, వెంటనే సంబంధిత శాఖాధికారులను ఆదేశించి తాగునీటి సరఫరా సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని బీజేపీ నాయకులకు హామీ ఇచ్చినట్లు తెలియజేశారు.

## అందెశ్రీ చిత్రపటానికి నివాళులర్పించిన న్యూ మాస్టర్ మైండ్ స్కూల్ సిబ్బంది...



**దౌల్తాబాద్ ,మేజర్ న్యూస్(నవంబర్ 10):** మండలంలోని తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ అకాల మరణం చెందడంతో న్యూ మాస్టర్ మైండ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి మౌనం పాటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందెశ్రీ మరణం తెలంగాణకు తీరనిలోటు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజా అరుణ్, కరస్పాండెంట్ సతీష్ ముదిరాజ్, కొంద్రు నర్సింలు, ఉపాధ్యాయులు బసంత్ రెడ్డి,నాగరాజ్, మాణిక్యప్ప,డనియల్ విజయలక్ష్మి, స్రవంతి, కావేరి, స్వప్న, మాదవి, శ్వేతా, పల్లవి, కవిత, నర్మద, మమత, లలిత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీవోగా బాధ్యతలు స్వీకరించిన వినయ్ కుమార్...



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్( నవంబర్ 10) :-** తాండూరు మండల ఎంపీవోగా వినయ్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విధి నిర్వహణలో తోటి ఉద్యోగులు ఎలాంటి తప్పులు చేసిన సహించేది లేదని అలాంటి వాటికి ఉపేక్షి ంచేది లేదని పేర్కొన్నారు. నాకు ఇచ్చిన ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తాన ని తోటి ఉద్యోగులతో కలిసిపోయే విధులు నిర్వహిస్తానని మాపై అధికారులకు సూచనలు పాటిస్తూ కిందిస్థాయి అధికారులను కలుపుకొని వెళ్తూ విధులు నిర్వహిస్తానని ప్రజలకు న్యాయం చేకూరేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## సైబర్ నేరాల నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పోలీస్‌లకు అవసరం...

● మేడిపల్లిలో సిటీ ట్రైనింగ్ సెంటర్ నిర్మాణ పనులు ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డీజీపి శివధర్ రెడ్డి




**మేడిపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 10):** సైబర్ నేరాలను అదుపు చేసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పోలీసు లకు ఎంతో అవసరమని తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి పేర్కొన్నా రు. మేడిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న రాచకొండ కమిషనరేట్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం రాచకొండ కమిషనర్ జి.సుధీర్ బాబు ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీజీపీ ముఖ్య అతిథిగా పాల్గొని సిటీ ట్రైనింగ్ సెంటర్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడు తూ.... సైబర్ నేరాలను, రోడ్డు ప్రమాదాలను అరికట్టేం దుకు ఈ సిటీ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం ముఖ్య ఉద్దేశ్య మని అన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా రూ.4కోట్లు సిటీ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు ఇవ్వడం పట్ల దాతలు దివిస్ లేబరేటరీ లిమిటెడ్ యాజ మాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజా, ఏసీపీ చక్రపాణి, మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి, రాచకొండ వివిధ విభాగాల పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వండర్ లా సంస్థ సహకారం అభినందనీయం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు 10): వండర్ లా అమ్యుస్ మెంట్ పార్క్ సహకారం అభినందనియమని కమీషనర్ వాణి అన్నారు. సోమవారం తుక్కుగూడ పురపాలక కార్యాలయలంలో వండర్‌లా సంస్థ సిఎస్ఆర్ (కార్పొరేట్ సామాజిక బాధ్యత ) నిధుల ద్వారా వాహనని అందజేశారు. ఈ సందర్భంగా ఈ వాహనం విపత్తు నిర్వహణ, భారీ వర్షాల సమయంలో అత్యవసర చర్యలకు, పారిశుద్ధ్య కార్యకలాపాలకు పురపాలక సంఘంనకు ఎంత గానో ఉపయోగపడుతుంది అని కమిషనర్ వాణి పేర్కొన్నారు. ప్రజా సేవల మెరుగుదల కోసం విలువైన సహకారం అందించిన వండర్లా సంస్థ ప్రతినిధులకు కమిషనర్ కృతజ్ఞుతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సౌమిక్ కుమార్, సీనియర్ ఆసిస్టెంట్ మల్లేష్ ,వండర్‌లా పార్క్ హెడ్ మధుసూదన్ ,పిఆర్ హెడ్ రాంబాబు ,హెచ్ఆర్ హెడ్ రతీష్ మౌళి, మధు,సత్యనారాయణ చారీ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీపై చర్యలు తీసుకోవాలి

### –జిల్లా కార్యదర్శి గీరెడ్డి సత్యనారాయణరెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 10)ః రైతును మోసం చేసి నకిలీ విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీపై చర్యలు తీసుకోవాలని కిసాన్ సంఘం జిల్లా కార్యదర్శి గీరెడ్డి సత్యనారాయణరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం చేవెళ్ల మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో సమావేశం నిర్వహించి ఏవో శంకర్‌లాల్‌కు వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీపరిధిలోని కందవాడ వార్డుకు చెందిన రైతు దశరథరెడ్డి, మల్లారెడ్డి, యాదిరెడ్డి, మల్లారెడ్డి నలుగురు రైతులు మైకో కంపెనీ వారి లాట్ నెం. 107846,112444 మొత్తం 117 ప్యాకెట్లు బీట్‌రూట్ విత్తనాలు కొనుగోలు చేశారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు మొలకెత్తకపోవడంతో రైతులు బోరున విలపించారు. నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని, నకిలీ విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నారాయణదాస్‌గూడకు చెందిన నర్సింలు డీటీఆర్ కాలిపోవడంతో విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. వికారాబాద్ నుంచి వచ్చామని డీటీఆర్ మార్చేందుకు రూ. 3వేలు ఇవ్వాలని రైతును అడగడంతో తనకు ఆరోగ్యం బాలేదని, డబ్బులు ఇవ్వలేదని తెలిపిన ముక్కు పిండి డబ్బులు వసూల్ చేశారని తెలిపారు. ఇదే విషయాన్ని డీఈ, ఏఈ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. రైతులను ఇబ్బందులు పెడుతున్న విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కిసాన్ సంఘం నాయకులు వీరేశం, వెంకట్‌రెడ్డి, దశరథరెడ్డి, పాండు, మల్లారెడ్డి, యాదిరెడ్డి, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

# కడ్తాల్‌లో ఎంఎంఎస్ ఆధ్వర్యంలో వడ్లకొనుగోలు కేంద్రం ప్రారంభం

కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 10): కడ్తాల్ మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసంద్భంగా మండల మహిళాసమాఖ్య అధ్యక్షురాలు కుమారి ధాన్యం కొనుగోలుకేంద్రానిన ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కొనుగోలు కేంద్రంలో ఏ–గ్రేడ్ వరి ధాన్యం క్వింటాల్‌కు 2389 రూపాయలు, బి–గ్రేడ్ వరి ధాన్యం క్వింటాల్ కు 2369 రూపాయల మద్ధతు ధరతో పాటు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం విక్రయానికి తెచ్చే రైతులంతా తమ ధాన్యంలో తేమశాతం 17 లోపు ఉండేలా చూడాలని, విక్రయానికి వచ్చే సమయంలో తమవెంట భూమి పాస్ బుక్ జీరాక్స్ కాపీ , ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం జీరాక్స్ కాపీలతో పాటు ఆధార్ కార్డుకు అనుసంధానం చేయబడ్డ ఫోన్ కలిగిఉండాలని తెలిపారు. అదేవిధంగా బ్యాంకు ఖాతా అనుసంధానం చేయబడ్డ ఫన్ కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల సమాఖ్య అధ్యక్షురాలు కుమారి, ఉప అధ్యక్షురాలు సుజాత, ఎమ్ఎస్ఓబిలు, గ్రామ సంఘం ఓబిలు, మండల సమాఖ్య ఏపిఎమ్ రాములు, సిసిలు శ్రీలత, ధనలక్ష్మి, హైమావతి, నర్సింహ మహిళాసమాఖ్య అకౌంటెంట్ విజేందర్, విఓఏలు శైలజ, వనిత, లావణ్య జంగయ్య ఛత్రు తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం : సిడిపివో శాంతిశ్రీ





మహేశ్వరం,మేజర్ న్యూస్ (నవంబరు 10) : బాల్య వివాహాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ,నేరాలకు సహకరించిన వారికి కూడ శిక్ష పడుతుందని మహేశ్వరం సిడిపీవో శాంతిశ్రీ అన్నారు. సోమవారం మండలంలోని తుమ్మలూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో బేటి బచావో–బేటి పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన క ల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..చిన్న వయస్సులో పెళ్లి చేసుకోవటంతో కుటుంబ వ్యవహారాల పై అవగాహన లేక పోవడంతో కలహాలు ఏర్పాడడం జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహాల వయస్సు బాలికలకు 18 సంవత్సరాలు బాలురకు 21 సంవ త్సరాలు ఉండాలని తెలిపారు. బాల్య వివాహాలకు పాల్పడితే 1098,100 నెంబర్లకు కాల్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుపర్వైసర్ సువర్ణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగ, వివో సునిత, ప్రమీల, ఓబి జ్యోతి,అంగన్‌వాడి టీచర్ తేజ,అమృత, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహనిర్మాణానికి గోవింద్ కరుణప్ప రూ.51వేల విరాళం



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 10): నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో ఏర్పాటుచేయనున్న ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికి మండల సాక్షి రిపోర్టర్ గోవింద్ కరుణప్ప 51వేల రూపాయల విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఈసందర్భంగా దేశభక్తి, వీరోచిత్వానికి ప్రతీక, హైందవ సమాజ సంస్కృతి పరిరక్షణకు కృషిచేసిన ఛత్రపతి జీవితచరిత్రను ఆయన వివరించారు. తనకోసం కాకుండ పదిమంది మేలు కొరకు పరితపించేవారే మహర్షులవుతారని, ఉన్నంతలో పరులకు మేలు చేయడంతో పాటు సమాజహితానికి పాటుపడినప్పుడే మానవ జీవితానికి సార్థకత లభిస్తుందని కరుణప్ప పేర్కొన్నారు. నర్సప్పగూడలో ఛత్రపతి విగ్రహాన్ని ప్రతిష్టించాలన్న తలంపుతో ముందుకు సాగుతున్న యువతను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## టిప్పర్ డ్రైవర్ కుటుంబానికి ప్రభుత్వ ఆర్థిక సాయం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 10)ః చేవెళ్ల మండలం మీర్జాగూడ స్టేజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్ మహారాష్ట్ర నాందేడ్ జిల్లా, ఖాదర్ తాలుకా, బేజవాడ గ్రామానికి చెందిన ఆకాష్ ధ్యానోభ కంబాలే మృతి చెందాడు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 5లక్షలు ప్రకటించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మృతున్ని కుటుంబ సభ్యులకు రూ. 5లక్షల చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, డిప్యూటి తహసీల్దార్ రాజేందర్, చేవెళ్ల, ముడిమ్యాల సోసైటి చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, నియోజకవర్గం నాయకులు సున్నపు వసంతం, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, దావల్గారి గోపాల్‌రెడ్డి, పడాల ప్రభాకర్, జనార్దన్, రాంచంద్రయ్యగౌడ్, సీనియర్ నాయకులు బల్వంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, నాయకులు లియాఖాత్, ఎర్ర గోపాల్ తదితరులు ఉన్నారు.

## అందెశ్రీ మృతి చాలా బాధాకరం

**మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి**

కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 10): తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రచయితీ అందెశ్రీ ఆకస్మిక మరణం తెలంగాణ సాహితి లోకానికి తీరని లోటని కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. అందెశ్రీ తన గీతంతో మలిదశ ఉద్యమాన్ని ఉగ్రూతలూగించారని, తెలంగాణ సమాజాన్ని ఒక్క తాటిపైకి తీసుకువచ్చిన ఘనత అయనకు దక్కుతుందన్నారు. అందెశ్రీ మరణం తనను చాలా భాధించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అందెశ్రీ మృతి పట్ల విశాలశ్రావణ్‌రెడ్డి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

## నేడు, రేపు మండలానికి మిషన్‌భగీరథ తాగునీటి సరఫరా నిలిపివేత

- బిడబ్లుఎస్‌సి పైప్‌లైన్ లీకేజీ మరమ్మత్తుల కారణంగా ఈనెల 12వరకు నీటి సరరఫరాలో అంతరాయం
- గ్రామపంచాయతిల అధికారులు, ప్రజలంతా సహకరించి ప్రత్యేమ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి
- వివరాలు వెల్లడించిన భగీరథ కడ్తాల్ డివిజన్ ఇంజనీర్ రామకృష్ణ, మాడ్గుల ఏఇ శ్రీనివాస్‌లు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 10): మాడ్గుల మండలానికి కొత్ర నుండి మిషన్‌భగీరథ పథకం ద్వారా సరఫరా అయ్యే తాగునీటి పైప్‌లైన్ లీకేజీ కారణంగా మంగళవారం నుండి ఈనెల 12 వరకు నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ కడ్తాల్ డివిజన్ ఇంజనీర్ రామకృష్ణ, మాడ్గుల ఏఇ శ్రీనివాస్‌లు తెలిపారు. గ్రామ పంచాయతిల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు , ప్రజలంతా సహకరించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని వారు సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

# ఎల్‌జి టీవీ అందజేసి స్నేహ ఫామ్ ఫౌండేషన్ చైర్మన్ రాంరెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 10)ః మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల దిర్శంపల్లి పాఠశాలలో స్నేహ ఫామ్ ఫౌండేషన్ చైర్మన్ రాంరెడ్డి ఒక లక్ష రూపాయలతో ఎల్ జి టీవీ నీ ప్రైమరీ పాఠశాల దిర్శంపల్లి డోనేట్ చెయ్యడం జరిగింది. టీవీ నీ స్నేహ పౌండ్ పౌడేషన్ సభ్యులు సురేష్ రెడ్డి వారి బృందం పాఠశాలకు విచ్చేసి ఇవ్వడం జరిగింది. స్నేహ ఫౌండేషన్ వారికి దోమ మండల మండల విద్యాధికారి వెంకట్ అభినందించారు. అన్ని పాఠశాలల్లో దాతలు ముందుకు వచ్చి పాఠశాలలో పాఠశాలకు కావాల్సిన మెటీరియల్ ను ఇవ్వడం ద్వారా నిరుపేద విద్యార్థులకు సహాయం చేయడం వలన పేద పిల్లలు ఉన్నత చదువులు నేర్చుకునే అవకాశం ఉంటది అన్నారు. అలాగే దిర్సంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేశవులు మాట్లాడుతూ మా పాఠశాలకు లక్ష రూపాయలతో ఎల్‌జి టీవీ ఇచ్చినందుకు స్నేహ ఫౌండేషన్ వారికి నా తరపున మా ఉపాధ్యాయులు విద్యార్థుల తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. మా విద్యార్థులు టీవీ ద్వారా సులువుగా విద్యను నేర్చుకునే అవకాశం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాజీ చైర్మన్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శివకుమార్, గ్రామ పెద్దలు కొండ రెడ్డి, హనుమంతు, వెంకట్ రాములు, కాజా, బందెయ్య, శ్రీను పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సోమవారం రైతు అన్నదానం

● మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రైతు పరిరక్షణ సమితి సేవా కార్యక్రమం ● దాతృత్వంతో ముందుకొచ్చిన సామాజిక కార్యకర్త కొమ్మరాజుల వెంకటేష్



**శామిర్ పేట,మేజర్ న్యూస్, (నవంబర్ 10):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం రెండో విడత "రైతు అన్నదానం" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమానికి సామాజిక కార్యకర్త కొమ్మరాజుల వెంకటేష్ ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని మాట్లాడుతూ, "ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి అనేకమంది ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం వస్తుంటారు. అటువంటి వారికోసం మా సంస్థ తరఫున ప్రతి సోమవారం 'అన్నదానం కార్యక్రమం' నిర్వహిస్తున్నాం. మొదటి విడతతో పోలిస్తే రెండో విడతలో మరింతమందికి సేవలందించగలిగాం. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోంది," అన్నారు.

ఇలాంటి పుణ్యకార్యాలకు మరింత మంది దాతలు ముందుకు రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొమ్మరాజుల వెంకటేష్ అందించిన ఆర్థిక సహకారం పట్ల ఆమె ధన్యవాదాలు తెలిపారు.

సమితి ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ మాట్లాడుతూ, "మా సంస్థ స్థాపించిన నాటి నుండి ప్రజలకు సేవ చేయడం మా ప్రధాన ధ్యేయం. గతంలో కూడా అనేకసార్లు అన్నదానం, సేవా కార్యక్రమాలు నిర్వహించాం. రైతు అన్నదానం కార్యక్రమానికి సహాయం అందించదలచిన వారు 9032088236 నంబర్ ద్వారా సంప్రదించవచ్చు," అన్నారు.

జిల్లా అధ్యక్షుడు పంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం కొనసాగిస్తాం. రైతు అన్నదానం మా సంస్థ యొక్క నిరంతర సేవా కార్యక్రమంగా ఉంటుంది," అన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, అంబాల మల్లేష్, అంబాల విష్ణు, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకాపురి, శ్రీ సాయి నగర్ కాలనీ అధ్యక్షునిగా యాదవ రెడ్డి

● నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్10):**
మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపురి కాలనీ, శ్రీ సాయి నగర్ కాలనీల నూతన అధ్యక్ష, కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా యాదవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కాసుల మహేష్ గౌడ్, ట్రెజరీగా ఆనంద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యవర్గ సభ్యులను తూముకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సన్మానించారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన యాదవ రెడ్డి మాట్లాడుతూ, కాలనీ ప్రజల అందరి సహకారంతో కాలనీ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని పాంబండ ఆలయంలో ప్రత్యేక పూజలు..



ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 10):**
చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి గుండెకు సంబంధించిన శాస్త్ర చికిత్స అపోలో హాస్పిటల్‌లో జరిగింది. వారు ఆరోగ్యంతో తొందరగా కోలుకోవాలని దిశా అడ్వైజరీ కమిటీ మెంబర్, కుల్కచర్ల మాజీ సర్పంచ్ డాక్టర్ జానకిరామ్, దిశా టెలికం అడ్వైజరి కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్ కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్లికిచర్ల శివారులో కొలువైన పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో రుద్రాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి, బీఎండబ్ల్యూ కుల్కచర్ల మండల రిసోర్స్ పర్సన్ రాంచంద్రయ్య, బిజెపి మండల కార్యదర్శి చీపిరి రాములు తదితరులు పాల్గొనడం జరిగింది.

## శివ గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ ఆధ్యాత్మిక సేవలు హర్షణీయం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీ మల్లికారుజన భక్త సమాజం అధ్యక్షులు, శివ గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ ఆధ్యాత్మిక సేవలు హర్షణీయమని తెలంగాణ మొదటి స్పీకర్ మధుసూదనాచారి అన్నారు. సోమవారం శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయంలో ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మధుసూదనాచారి పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. శాంతి సమాజం స్థాపన కోసం, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో బాగంగా భక్తులకు ఉచిత బోజనం, ఉచిత వసతి కల్పిస్తు శివ తత్వం విశ్వవ్యాప్తం చేయాలన్న సంకల్పం చాలా గొప్పదని ఈ సందర్భంగా ఆయన సతీష్‌కుమార్‌గౌడ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు సాయినాద్‌రాజ్, కళ్యాణ్, సుబ్బు, సందీప్, పవన్, శివభక్తులు, అయ్యప్ప స్వాములు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తెలంగాణ కవి అందె శ్రీ మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పద్మారావు, బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్

సీతాఫలమండి, మేజర్ న్యూస్:
సుప్రసిద్ధ తెలంగాణ కవి అందెశ్రీ మృతి పట్ల సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సోమవారం లాలాపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో అందెశ్రీ భౌతిక కాయానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఎం.పీ. రవి చంద్ర, ఇతర నాయకులతో కలిసి పద్మారావు గౌడ్ నివాళులర్పించారు. అందె శ్రీ తో తన వ్యక్తిగత అనుబంధాన్ని పద్మారావు గౌడ్ గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం తెలంగాణ సమాజానికి లోటని, తెలంగాణ సంస్కృతిని చాటి పేద ప్రజల గొంతుకగా నిలిచారని నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని పేర్కొంటూ, కుటుంబ సభ్యులకు, అభిమానులకు పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

## బ్యాడ్మింటన్ టోర్నమెంటులో సత్తా చాటిన నగర క్రీడాకారులు

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 10 : అండర్ 11 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలలో మ్యాచ్ పాయింట్ అకాడమీకి చెందిన క్రీడాకారులు అద్భుతమైన ఆటతో మెయిన్ డ్రా కు అర్హత సాధించారు. బాలికల సింగిల్స్ విభాగంలో చేలూరు శాన్వి, బాలురు సింగిల్స్ విభాగంలో అధిక ధ్రువాన్ష్ రెడ్డి, లిఖిత్ లు మెయిన్ డ్రా కు అర్హత సాధించగా, యువ క్రీడాకారిణి శాన్వి లాట్టల సింగిల్స్ మరియు డబుల్స్ విభాగంలో మెయిన్ డ్రా కు అర్హత సాధించింది. ఈ సందర్భంగా మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం ఇండోర్ స్టేడియంలో యువ క్రీడాకారుల ను ఘనంగా సత్కరించారు. అనంతరం మ్యాచ్ పాయింట్ అకాడమీ చైర్మన్ ముప్పాల వేణు మాట్లాడుతూ.. నాణ్యమైన క్రీడాకారులను తయారు చేయడం సులభం కాదని రోజుకు 9 గంటలు నిరంతరంగా సాధన చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. అకాడమీకి చెందిన యువ క్రీడాకారులు అద్భుతంగా రాణిస్తూ ఉండడం ఎంతో సంతోషంగా ఉందని, రాబోయే రోజుల్లో రాష్ట్ర, జాతీయస్థాయిలో తప్పకుండా విజయాలు సాధిస్తారని ఆకాంక్షించారు. అనుభవజ్ఞులైన కోచ్ లు ఉండడం వల్లనే సాధ్యమైందని తెలిపారు. కార్యక్రమంలో మ్యాచ్ పాయింట్ అకాడమీ కోచ్ లు గాదె సిద్ధార్థ రెడ్డి, కే వినోద్, సనపతి శివ, అయ్యపు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటు

**-టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరథ్**

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 10 : ప్రముఖ కవి, రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ మరణం తెలంగాణ సమా జానికి తీరని లోటు అని టీడీపీ జా తీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ అన్నారు. అందెశ్రీ మరణం పట్ల సోమవారం ఆయన ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. తన మాట, పాటతో పేదల జీవితాలను కండ్లకు కట్టినట్టు చూపిన గొప్ప కవి అందెశ్రీ అని తెలిపారు. మాయమైపోతున్న డమ్మామనిషన్నవాడు అనే పాటతో పాటు ఎన్నో ఉద్యమ గీతాలు రాశా రని గుర్తు చేశారు. తెలంగాణ సాహి తీ శిఖరం నేల కూలిందంటూ... ఆ యన మరణం పట్ల ఆయన తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. స్వరా ష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నా రు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ఈ సందర్భం గా ప్రగాఢ సానుభూతి తె లిపారు. ఆయన ఆత్మకు శాంతి చే కూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

సూర్య
www.suryaa.com
12
మంగళవారం
11 నవంబర్

## ఈనెల 12న చిల్డ్రన్స్ వరల్డ్ మ్యాగ్జిన్ ఆవిష్కరణ

నిజాంపేట్, మేజర్ న్యూస్: చిల్డ్రన్స్ వరల్డ్ మ్యాగ్జిన్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ఉదయం 10గంటల నుండి ఉంటుందని నిజాంపేటలోని రాజధాని రెసిడెన్షియల్ స్కూల్ లో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు భాను ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ సి పి రవికిరణ్ రెడ్డి, వోలేటి పార్వతీశం, చొక్కాపు వెంకటరమణ లను ఆహ్వానించినట్లు భాను ప్రకాష్ తెలిపారు. బాలల దినోత్సవ వేడుకలు చిల్డ్రన్స్ వరల్డ్ ఉన్నతమైన, ఉదాత్తమయిన ఆశయాలతో, పిల్లల భావి ఉన్నతికోసం, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న సంస్థ చిల్డ్రన్స్ వరల్డ్. బాల బాలికల కోసం, వారిని రచనా వ్యాసంగం వైపుకు, పుస్తక పఠనం వైపుకు మళ్ళించి జర్నలిజం పై మక్కువ కల్పించాలని వారు రచించిన వ్యాసాలు, కథానికలు, కార్టూనులు, గేయాలు వారి ఫోటోలతో ప్రచురించి వారిని ప్రోత్సహిస్తున్న సంస్థ చిల్డ్రన్స్ వరల్డ్. నవంబర్ 14చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం నవంబర్ 10వ తేదీ నుండి 13వ తేదీ వరకు నిజాంపేటలో ఉన్న రాజధాని స్కూల్ లో జంటనగరాలలో ఉన్న పాఠశాలల విద్యార్థులకు సాంస్కృతిక పోటీలను నిర్వహిస్తుంది. ఇతివృత్తం తెలంగాణా సంస్కృతి ప్రతిబింబించే ప్రదర్శనలు.జంటనగరాలలోని పాఠశాలలు ఇందులో పాల్గొన వచ్చును. పాల్గొని ప్రదర్శనలను ఇచ్చిన ప్రతి పాఠశాలకు ప్రదర్శనాజ్ఞాపిక, ఉత్తమ ప్రదర్శనలకు జ్ఞాపికలు, ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసాపత్రాలు బహూకరించబడుతాయి. అంతేగాక చిల్డ్రన్స్ వరల్డ్ మ్యాగజైన్ ఒక ప్రత్యేక సంచికను విడుదల చేస్తుంది.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కాలె యాదయ్య





చేవెళ్ల, మేజర్న్యూస్ (నవంబర్ 10): రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల సహకార సంఘం కార్యాలయంలో చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డితో కలిసి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. దళారుల చేతుల్లో రైతులు మోసపోవద్దనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందన్నారు.ప్రభుత్వం క్వింటాల్ మొక్కజొన్నకు రూ.2400 మద్దతు ధర కల్పిస్తుందన్నారు. రైతులకు నేరుగా తమ అకౌంట్‌లో డబ్బులు జమ అవుతాయని చెప్పారు. రైతులను ఆదుకునేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, ముడిమ్యాల సొసైటీ వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ సర్పంచులు బండారి శైలజాఆగిరెడ్డి, రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, దవల్గారి గోపాల్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, పడాల ప్రభాకర్, భీమయ్య, రాంచంద్రయ్యగౌడ్, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఉపసర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, సీనియర్ నాయకులు బల్వంత్‌రెడ్డి, సొసైటి డైరెక్టర్లు పైండ్ల మధుసూదన్‌రెడ్డి, కవ్వగూడెం ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్దన్, యాదిరెడ్డి, నరేందర్, మల్లేష్, నాయకులు మాణిక్యం, ఎర్ర గోపాల్ తదితరులు ఉన్నారు.

# సీఐటీయు మహాసభలు విజయవంతం చేయాలి




శంషాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో 10, 11 న జరగ బోయే సీఐటీయు జిల్లా నాల్గవ మహాసభను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు శంషాబాద్ మండలం నాయకుడు నాయకుడు జె సామెల శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ప్రవీణ్ డి నాగేష్ జయేందర్ తదితర మున్సిపాలిటీ కార్మికులందరూ పాల్గొన్నారు ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకుడు జె సామెల్ మాట్లాడుతూ కార్మికులకు యొక్క చట్టాలను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మికుల పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. కార్మికులకు ఉన్న 44 చట్టాలను ఇప్పుడు కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందని ఆయన ఖండించారు ఇలాగే కొనసాగితే కార్మికులకు ఉన్న హక్కులు పూర్తిగా పోతాయని ఈ యొక్క విధానాన్ని వెనక్కి తీసుకొని కార్మికుల న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ జిల్లా మహాసభలో ఈ నాలుగవ జిల్లా మహాసభలో కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తీర్మానాలు చేసి మరో ఉద్యమాలకు సన్నధారవుతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఇందిరా రవి తదితర కార్మికులందరూ పాల్గొన్నారు.

# జూబ్లీ హిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### కాంగ్రెస్ పార్టీ రాజీవ్ పంచాయతీ రాజ్ సంఘటన్ అధ్యక్షులు రాచమల్ల సిద్దేశ్వర్

శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 10) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షులు రాచమల్ల సిద్దేశ్వర్ విస్తృతంగా ఇంటింటా ప్రచారం చేస్తూ... మహిళలు, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేస్తూ స్థానిక అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఓటేయాలని రాచమల్ల సిద్దేశ్వర్ కోరారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఎర్రగడ్డ డివిజన్ లోని ప్రభాత్ నగర్ కాలనీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడప గడపకూ తిరుగుతూ కాలనీవాసును ఆప్యాయంగా పలకరించిన హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిస్తే ప్రజలకు జరిగే మేలును వివరించారు. ఈ సందర్భంగా రాచమల్ల సిద్దేశ్వర్ మాట్లాడుతూ...

కాంగ్రెస్ పార్టీ అంటేనే సంక్షేమం అభివృద్ధి అని అన్నారు. పేదల సంక్షేమానికి పని చేసే కాంగ్రెస్ పార్టీనే జూబ్లీహిల్స్ ప్రజలు ఆదరిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు ఇందిరమ్మ ఇల్లు, ఆ ఇంటికి విద్యుత్ వెలుగులు



వచ్చాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్కొకరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు.

## ఎమ్మెల్యే శంకరన్నపై విమర్శలు చేయడం సరికాదు..?

- ఖబడ్దార్ బిసి సేన మహిళా అధ్యక్షురాలు ప్యాట జయశ్రీ...!
- షాద్ నగర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత అగ్రహం..



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( నవంబరు:10): గత రెండు సంవత్సరాలుగా షాద్ నగర్ నియోజకర్గంలో అహర్నిశలు అభివృద్ది కోసం కృషిచేస్తున్న బి సి. నాయకులు మన బోలో శంకరు నీ పై విమర్శలా అని ఆమె అవేశం వ్యక్తం చేశారు. ఓ బి సి సేన మహిళా ఎమ్మెల్యే ను కించపరచడం తగదని అమే అన్నారు. ఎమ్మెల్యేగా పదవి బాధ్యతలు చేపట్టిన ప్పాటి నుండి ఇప్పటికీ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అమే అన్నారు. శంకరన్న అహర్నిశలు బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేస్తున్న వ్యక్తి అని ఆమె అన్నారు. చౌదరి గూడెం మండల బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ ఇప్పటికైనా నీవు అన్న మాటలు వెనక్కి తీసుకుని, ఎమ్మెల్యే శంకరన్న కు క్షమాపణ చెప్పాలని అమే హెచ్చరించారు. ఓ బి సి ఎమ్మెల్యే శంకరన్న పై నిందలు వేయడం సరికాదు అని ఆమె ప్రశ్నించారు. జయశ్రీ మిరు అన్న మాటలు వెనక్కి తీసుకుని ఎమ్మెల్యే శంకరన్న కు క్షమాపణ చెప్పాలని అమే హెచ్చరించారు. లేదా నిపై కఠిన చర్యలు తీసుకుంటామని అమే అన్నారు.

## కరాటేలో ప్రతిభను చాటిన ఓయాసిస్ పాఠశాల విద్యార్థులు






శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 10) : ఆదివారం, 9-11-2025 న శంకర్పల్లిలో జరిగిన స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ %-% 2025 పోటీలో శంషాబాద్ మండల పరిధిలోని అమ్మపల్లి ఓయాసిస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ 16 మంది విద్యార్థులు కరాటేలో తమ ప్రతిభను ప్రదర్శించి చాంపియన్లుగా నిలిచారు. ఈసందర్భంగా విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి పాఠశాల యాజమాన్యం అభినందించారు. సరియైన శిక్షణ ఉంటే విధ్యార్థుల ఎలాంటి పోటీల్లో నైనా విజయం సాదిస్థారని ప్రిన్సిపాల్ ఉమాదేవి తెలిపారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

చందానగర్,మేజర్ న్యూస్ : ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం ఈ నెల 9న లింగంపల్లి రైల్వే స్టేషన్ 6వ ప్లాట్‌ఫామ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో కనిపించాడు. స్థానికులు 100 ద్వారా పోలీసులకు తెలిపారు. సమాచారం అందుకున్న చందానగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు.కాగా సోమవారం ఆ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. కాగా ఆ వ్యక్తి వయస్సు సుమారుగా 40సంవత్సరాలు ఉంటుందని,బహుశా భిక్షాటన చేస్తూ ఉంటాడని, ఎవరైనా గుర్తు పడితే తమను సంప్రదించాలని చందానగర్ పోలీసులు సూచించారు.